


మీరు ఎక్కడ ఉన్నా, ఎవరితో ఉన్నా, మీ సొంత ఇంట్లో ఉన్నట్లుగా హాయిగా, సహజంగా ఉండగలగడమే మానవ పరిణామ క్రమంలోని నిజమైన పరిణతి అని నేను అంటాను.“ప్రస్తుత క్షణంలో మీరు నిర్దోషులు. తప్పు చేసిన వ్యక్తి తన సామాను సర్దుకుని ఎప్పుడో వెళ్లిపోయాడు. ఇప్పుడు మీలో ఒక కొత్త వ్యక్తి ఉన్నాడు.”

- గురుదేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ జీ

www.prajadeevena.com

ప్రజా దీవెన

సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

నల్లగొండ | సంపుటి : 12 | సంచిక : 09 | సోమవారం | 16 నవంబర్ 2026 | పేజీలు : 04 వెల ₹5

ఎల్ నినోను ఎదుర్కొనేందుకు ఐదువేల కోట్లివ్వండి

ప్రాజెక్టుల పూర్తికి చేయూతనివ్వండి
అంతర్రాష్ట్ర వివాదాలు పరిష్కరించండి
పాలమూరు, సీతమ్మసాగర్, డిండికి సహకరించండి
3 ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు త్వరగా ఇవ్వండి
‘తుమ్మిడిహట్టి’ 152 మీటర్ల ఎత్తుకు మహారాష్ట్రను ఒప్పించండి
సమ్మక్క- సారలమ్మకు ఛత్తీస్‌గఢ్ నుంచి ఎన్‌వోసీ ఇప్పించండి
ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణకు తీరని నష్టం జరిగింది
భూగర్భ జలాల సంరక్షణకు రూ.5 వేల కోట్లు ఇవ్వండి
ప్రధాని నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తులు
ఖేలో ఇండియా పోటీల నిర్వహణ అవకాశంపై కృతజ్ఞతలు
పోటీల ప్రారంభ, ముగింపు వేడుకలకు రావాలని ఆహ్వానం





ప్రజా దీవెన, న్యూఢిల్లీ : తెలంగాణలోని సాగునీటి ప్రాజెక్టులకు అండగా నిలవాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. కీలకమైన పాలమూరు-రంగారెడ్డి, సీతమ్మసాగర్, డిండి ప్రాజెక్టులకు పెండింగ్‌లో ఉన్న పర్యావరణ అనుమతులను వేగంగా మంజూరు చేయాలని కోరారు. అంతర్రాష్ట్ర ప్రాజెక్టుల చిక్కుముడులు విప్పేందుకు చొరవ చూపాలని, తుమ్మిడిహట్టి వద్ద 152 మీటర్ల ఎత్తు పెంపునకు మహారాష్ట్రను ఒప్పించాలని, సమ్మక్క-సారలమ్మ ప్రాజెక్టుకు ఛత్తీస్‌గఢ్ నుంచి నిరభ్యంతర పత్రం (ఎన్‌వోసీ) ఇప్పించాలని విన్నవించారు. ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణ తీవ్రంగా నష్టపోయిందని, రాష్ట్రంలో భూగర్భ

మిగతా 2 లో

ఖేలో ఇండియా మస్కట్ ఆవిష్కరణ

ఈ క్రీడల నిర్వహణకు తెలంగాణ నుంచి రూ.203 కోట్ల నిధులు
తెలంగాణ క్రీడా చరిత్రలో.. ఖేలో ఇండియా ఒక మైలురాయి

నక్సల్స్ హింసకు నష్టపోయింది గిరిజనులే

ఇది గత ప్రభుత్వాల తప్పిదమే
గిరిజనుల ఓటు హక్కునీ హరించారు
మహారాష్ట్ర గడ్చిరోలిలో జనజాతీయ గౌరవ్ దివస్
వర్చువల్ పాల్గొని ప్రసంగించిన ప్రధాని మోడీ
గడ్చిరోలిలో రూ.3వేల కోట్లతో 246 అభివృద్ధి ప్రాజెక్టులు
పార్లమెంట్ ప్రాంగణంలో నివాళులర్పించిన రాష్ట్రపతి, ప్రధాని



4

దేశంలో నక్సల్స్ హింస కారణంగా అత్యధికంగా నష్టపోయింది గిరిజన సమాజమేనని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో నివసించే గిరిజనుల భద్రత, హక్కులను గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయని విమర్శించారు. నక్సల్స్ చేతుల్లో గిరిజనులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ అప్పన ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. మహారాష్ట్రలోని గడ్చిరోలిలో ఆదివారం నిర్వహించిన జనజాతీయ గౌరవ్ దివస్ కార్యక్రమంలో ప్రధాని మోడీ వర్చువల్గా ప్రసంగించారు.





04

శీతాకాల సమావేశాలకు వేళాయె

ఈ శీతాకాల సమావేశాల్లోనే డీలిమిటేషన్ బిల్లు
మహిళలకు మూడో వంతు రిజర్వేషన్లతో లోక్‌సభ స్థానాల సంఖ్య 850కి పెంపు.. అన్ని రాష్ట్రాల అసెంబ్లీల సంఖ్యాబలం కూడా..

భగ్గుమన్న బహ్రెయిన్



అమెరికా వైమానిక, రక్షణ రేడార్ లక్ష్యంగానే..
మూడు రోజుల వ్యవధిలో ఇది రెండో దాడి
ఇరాన్ వద్ద ఇంకా 2,500 క్షిపణులు
అమెరికా నిఘా సంస్థల అంచనా

04

గల్ఫ్ దేశం బహ్రెయిన్ ఆదివారం పేలుళ్లతో దద్దరిల్లింది. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధాన్ని ముగించే ఒప్పందంపై అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో.. బహ్రెయిన్‌లోని అల్-రిఫా హెలికాప్టర్ స్థావరం వద్ద ఉన్న అమెరికా వైమానిక రక్షణ రేడార్ లక్ష్యంగా దాడి చేసినట్టు టెహ్రాన్ పేర్కొంది. దీనిపై ఆరు డ్రోన్లతో దాడి చేసినట్టు ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) తెలిపిందని ఇరాన్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని ప్రెస్ టీవీ తెలిపింది.

ఆత్మగౌరవాన్ని అంగట్లో అమ్మేశారు



ఆ రెండు పార్టీల్లో హుందాతనం..
గౌరవం కరువు
గాంధీలకు బాడీ గార్డులా సీఎం రేవంత్‌రెడ్డి
అమిత్ చెప్పులు మోసిన రాష్ట్రానికి చెందిన ఓ కేంద్రమంత్రి
ఎక్స్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్

తెలంగాణ కాంగ్రెస్, బీజేపీ నేతల్లో వారి పదవులకు తగ్గట్లు ఉండాల్సిన హుందా తనం, గౌరవం కరువయ్యాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అభిప్రాయపడ్డారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఎక్స్‌లో పోస్టు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి గాంధీలకు బాడీగార్డులా వ్యవహరిస్తున్నారని, రాహుల్ గాంధీ బైక్ వెంట కాంగ్రెస్ మంత్రులు, పీసీసీ అధ్యక్షుడు పరుగులు తీయడం అవమానకరమన్నారు.

తెలంగాణకు భారీ వర్ష సూచన



ఈ నెల 20-22 తేదీల్లో కురిసే అవకాశం
ఏపీలోని కోస్తాకు మరో తీవ్ర తుఫాన్ ముప్పు

02

పదిరోజుల్లో పడిపోయిన ఉష్ణోగ్రతలు

పెరిగిపోతున్న చలి తీవ్రత
సిర్పూర్(యూ)లో 11.4, హైదరాబాద్‌లో 13.4 డిగ్రీల కనిష్ఠం
క్యూర్ పరిధిలో మరో పది రోజులు చలి తీవ్రం : వాతావరణ శాఖ

తెలంగాణకు భారీ వర్ష సూచన

ఈ నెల 20-22 తేదీల్లో కురిసే అవకాశం

ఏపీలోని కోస్తాకు మరో తీవ్ర తుఫాన్ ముప్పు

ప్రజా దీవెన, హైదరాబాద్ : ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడ్డ తీవ్ర అల్పపీడనం బలపడి, వాయుగుండంగా మారిందని, ఈ నెల 17 నాటికి తీవ్ర తుఫానుగా మారే అవకాశం ఉందని, దీని ప్రభావం కారణంగా ఏపీతో పాటు తెలంగాణలో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ నెల 20-22 తేదీల మధ్య రాష్ట్రంలోని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట, నల్లగొండ, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. మిగతా అన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆగ్నేయ బంగాళాఖాతంలోని తీవ్ర అల్పపీడనం ఉత్తర వాయవ్యంగా పయనించి ఆదివారం ఉదయానికి వాయుగుండంగా మారింది. ఇది సోమవారం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలోకి ప్రవేశిస్తూ తుఫాన్‌గా, మంగళవారానికి పశ్చిమ మధ్యబంగాళాఖాతంలోకి ప్రవేశించే క్రమంలో తీవ్రతుఫాన్‌గా మారుతుంది. తర్వాత ఏపీలోని కోస్తాంధ్ర తీరం దిశగా వస్తుందని ఐఎండీ తెలిపింది. 20న ఉదయం కళింగపట్నం, మచిలీపట్నం మధ్య తీరం దాటుతుందని అంచనా వేశారు. తీవ్ర తుఫాన్ ప్రభావంతో ఈనెల 18 నుంచి 20 వరకు కోస్తాలో వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు. కాగా, వాయుగుండం గంటకు 15 కి.మీ. వేగంతో ఉత్తర వాయవ్య దిశగా కదులుతోందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.

పదిరోజుల్లో పడిపోయిన ఉష్ణోగ్రతలు

రాష్ట్రంలో పడిపోతున్న ఉష్ణోగ్రతలు.. పెరిగిపోతున్న చలి తీవ్రత

సిర్పూర్(యూ)లో 11.4, హైదరాబాద్‌లో 13.4 డిగ్రీల కనిష్ఠం

క్యూర్ పరిధిలో మరో పది రోజులు చలి తీవ్రం : వాతావరణ శాఖ

ప్రజా దీవెన, హైదరాబాద్ : రాష్ట్రంలో చలి ప్రభావం రోజురోజుకి పెరిగిపోతోంది. శీతల గాలుల ప్రభావంతో ప్రజలు వణికిపోతున్నారు. ముఖ్యంగా విధులు ముగించుకొని సాయంత్రం ఇళ్లకు చేరిన వారు చలి తీవ్రత వల్ల తిరిగి బయటకు వచ్చేందుకు హడలిపోతున్నారు. తెల్లవారుజామున చలితోపాటు పొగ మంచు తీవ్రత కూడా అధికంగా ఉంటోంది. కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (యు) మండలంలో ఆదివారం 11.4 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. అదే జిల్లాలోని తిర్యాణిలో 12, కెరమెరిలో 13.3, వాంకిడిలో 13.7, జైనూరు, కాగజ్‌నగర్, రెబ్బెన మండలాల్లో 14.9 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ప్రజలు కూడా చలికి బెంబేలెత్తిపోతున్నారు. క్యూర్ పరిధిలోని 12కు పైగా ప్రాంతాల్లో ఆదివారం 13 నుంచి 15 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కాప్రా, చార్మినార్ ప్రాంతాల్లో 13.4 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత రికార్డయింది. పటాన్ చెరులో 13.8, అమీర్‌పేట 14.1, శేరిలింగంపల్లిలో 14.1 డి గ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. క్యూర్ పరిధిలో సాధారణం కంటే 4-5 డిగ్రీలు తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని వాతావరణశాఖ అధికారులు పేర్కొన్నారు. మరో పది రోజులు ఇదే తరహాలో వాతావరణం ఉంటుందని పేర్కొన్నారు. మరోపక్క, చలిగాలులు, పొగ మంచు దూర ప్రయాణాలపై ప్రభావం చూపెడుతున్నాయి. హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్, జేబీఎస్ బస్టాండ్లతోపాటు ఉప్పల్, దిల్‌సుఖ్‌నగర్ వంటి ప్రాంతాల్లో ఉదయం 5గంటల సమయంలో ప్రయాణికుల సంఖ్య తగ్గిందని ఆర్టీసీ సిబ్బంది చెబుతున్నారు. చలి వల్ల ఇటీవల ప్రయాణికులు ఆలస్యంగా బస్టాండ్‌లకు వస్తున్నారని ఆర్టీసీ అధికారులు పేర్కొన్నారు.

హైదరాబాద్‌లో తాగునీటి సమస్య లేదు

వచ్చే వానాకాలం వరకు రిజర్వాయర్లలో సరిపడా నిల్వలు

బీఆర్ఎస్ విమర్శలు అర్థరహితం.. సిగ్గులేని మాటలు

ఢిల్లీలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

ప్రజా దీవెన, హైదరాబాద్ : హైదరాబాద్ సహా రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి సమస్య లేదని, ఈ విషయంలో జరుగుతున్న అసత్య ప్రచారాల్లో వాస్తవం లేదని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. వచ్చే వానాకాలం వరకు ప్రజల తాగునీటి అవసరాలకు సరిపడా అన్ని రిజర్వాయర్లలో నీటి నిల్వలు ఉన్నాయని తెలిపారు. రాబోయే వేసవిలోనూ ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. ఆదివారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. గోదావరి జలాలను ఆంధ్రప్రదేశ్‌కు వదిలేశామంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని కొట్టిపారేశారుమేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయింది బీఆర్ఎస్ హయాంలోనేనని మంత్రి గుర్తు చేశారు. రూ.38,500 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించిన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు పనులు 30% పూర్తయి, రూ.11 వేల కోట్లు ఖర్చు చేసిన తర్వాత.. కేవలం కమీషన్ల కక్కుర్తితోనే ప్రాజెక్టును తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు తరలించారని ఆరోపించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నిర్మించడం వల్లే మేడిగడ్డ కుంగిపోయి నేడు ఈ దుస్థితి ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో తీవ్ర లోపాలు ఉన్నాయని, ప్రస్తుతం మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తిపోయడం సాధ్యం కాదని జాతీయ, అంతర్జాతీయ నిపుణులే తేల్చిచెప్పారని వివరించారు. ఇంతటి తప్పిదం చేసి ఇప్పుడు ప్రభుత్వంపై విమర్శలు చేయడానికి బీఆర్ఎస్ నేతలకు సిగ్గు, బుద్ధి ఉండాలని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

బీజేపీ నేతలదే దేశ ద్రోహం

విదేశీ ప్రతినిధుల ముందు ధర్నా చేస్తారా?: మల్లు రవి

తెలంగాణను అవమానించేలా సంజయ్ వ్యాఖ్యలు: చరణ్ కౌశిక్

ప్రజా దీవెన, హైదరాబాద్ : భారత్ సమ్మిట్‌కు వచ్చిన విదేశీ ప్రతినిధులను సన్మానించి పెట్టుబడులను ఆకర్షించడం దేశ ద్రోహం ఎలా అవుతుందంటూ బీజేపీ నేతలను కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి ప్రశ్నించారు. తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములయ్యేందుకు వచ్చిన ఆ విదేశీ ప్రతినిధుల ముందు బీజేపీ నేతలు ధర్నా చేయడాన్ని, వారిని అడ్డుకోవడానికి ప్రయత్నించడాన్నే దేశ ద్రోహం అంటారని మండిపడ్డారు. భారత్ సమ్మిట్‌కు వచ్చిన రాహుల్ గాంధీ దేశద్రోహం చేశారంటూ ఆ పార్టీ నేతలు చేసిన వ్యాఖ్యలను ఓ ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. భారత్ సమ్మిట్ వల్ల రాష్ట్రం అపవిత్రమైందంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యానించడం.. రాష్ట్ర ప్రగతిని, ఆత్మగౌరవాన్ని అవమానించడమేనని పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ చరణ్‌కౌశిక్ యాదవ్ మండిపడ్డారు. గతంలో ఢిల్లీలో జరిగిన సమ్మిట్ కర్టెన్-రైజర్ కార్యక్రమానికి హాజరైన కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అభినందనలు కూడా తెలిపారని గుర్తు చేశారు. కానీ సంజయ్ మాత్రం భారత్ సమ్మిట్ కార్యక్రమాన్ని దేశ ద్రోహం అనడం బీజేపీ ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు. జపాన్ డిప్యూటీ కాన్సుల్ జనరల్ ఇగాయ్ యుకాతో కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి హైదరాబాద్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో ప్రస్తుత రాజకీయ, ఆర్థిక పరిస్థితులు, రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, భారత్-జపాన్ ద్వైపాక్షిక సహకారంపై సుదీర్ఘంగా వారు చర్చించారు. గతేడాది ఏప్రిల్‌లో జపాన్ పర్యటన సందర్భంగా హైదరాబాద్‌లో 86 ఎకరాల విస్తీర్ణంలో ఎకో టౌన్‌షిప్ అభివృద్ధి, గ్రీన్ కొలాబరేషన్ ఒప్పందానికి సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదనపైనా చర్చలు జరిపారు.

ఎల్ నినోను ఎదుర్కొనేందుకు ఐదువేల కోట్లివ్వండి

మొదటి పేజీ తరువాయి



జలాల సంరక్షణకు రూ.5 వేల కోట్ల ఆర్థిక సాయం అందించాలని కోరారు. తెలంగాణలో 'ఖేలో ఇండియా' పోటీల నిర్వహణకు అవకాశం కల్పించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రీడల ప్రారంభోత్సవం, ముగింపు వేడుకలకు తప్పకుండా హాజరు కావాలని ప్రధానిని సాదరంగా ఆహ్వానించారు. ఈ మేరకు ఆదివారం న్యూఢిల్లీలో లోక్ కల్యాణ్ మార్గ్-7లోని ప్రధాని అధికారిక నివాసంలో నరేంద్రమోదీతో రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. ప్రధానికి మూడు వినతిపత్రాలు అందజేశారు. అనంతరం కేంద్ర క్రీడా, యువజన వ్యవహారాల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయను ఆయన నివాసంలో కలిశారు. ముఖ్యమంత్రి వెంట మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వాకిటి శ్రీహరి, రాష్ట్ర ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి జితేందర్ రెడ్డి, సీఎస్ సంజయ్ జాజు ఉన్నారు. ప్రధాని మోదీతో భేటీ ఆ వివరాలను తుగ్లక్ రోడ్డు-23లోని ముఖ్యమంత్రి అధికారిక నివాసంలో మంత్రులు ఉత్తమ్, శ్రీహరి మీడియాకు వివరించారు.

ప్రాజెక్టులకు అనుమతులు త్వరగా ఇవ్వండి

తెలంగాణకు న్యాయబద్ధంగా రావాల్సిన నీటి వనరులను సాధించుకోవడంలో ఇప్పటికీ తీవ్ర అడ్డంకులు ఎదురవుతున్నాయని ప్రధాని మోదీకి సీఎం రేవంత్ తెలిపారు. రాష్ట్రంలో సాగునీరు, తాగునీటి భద్రతను బలోపేతం చేసేందుకు తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, సీతమ్మసాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టు, డిండి ఎత్తిపోతల పథకంపై రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ.50 వేల కోట్లకు పైగా ఖర్చు చేసినా పర్యావరణ, ఇతర చట్టబద్ధమైన అనుమతులు పెండింగ్‌లో ఉండటంతో తాగునీటి ప్రయోజనాలు అందడం లేదని రేవంత్ పేర్కొన్నారు. పర్యావరణ అనుమతుల విషయంలో ఇటీవల సుప్రీంకోర్టు సానుకూల తీర్పు ఇచ్చినందున.. ఇక ఏమాత్రం ఆలస్యం లేకుండా పర్యావరణ, ఇతర అనుమతులు ఇచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఇక ప్రాణహిత నదిపై తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును 152 మీటర్ల ఎత్తుతో నిర్మించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని కోరారు. ఇటీవల మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్‌తో తాను సమావేశమైన విషయాన్ని ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. మహారాష్ట్రలో ముంపునకు పరిహారం ఇచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. తెలంగాణ సాగునీటి అవసరాల దృష్ట్యా తుమ్మిడిహెట్టికి మహారాష్ట్రను ఒప్పించాలని కోరారు.

సాస్కీ కింద 5 వేల కోట్లు మంజూరు చేయండి..

సాస్కీ కింద తెలంగాణకు అదనంగా రూ.5 వేల కోట్లు మంజూరు చేయాలని ప్రధాని మోదీకి సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో 70 నుంచి 90 శాతం మేర పూర్తయిన ప్రాజెక్టులకు ఈ నిధులను వినియోగించుకుంటామన్నారు. సమ్మక్కసాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌ను ఇప్పటికే కేంద్ర జలవనరుల సంఘానికి (సీడబ్ల్యూసీ) సమర్పించామని తెలిపారు. ఈ ప్రాజెక్టుతో ఛత్తీస్‌గఢ్‌లో ముంపునకు గురయ్యే భూమి, గ్రామాల వివరాల అంచనాకు పూర్తిస్థాయి నీటిమట్టం (ఎఫ్ఆర్ఎల్), బ్యాక్ వాటర్ స్థాయి గుర్తింపుతో కూడిన సమగ్ర సర్వేకు రూ.9.88 కోట్లు చెల్లించిన విషయాన్ని ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. ఛత్తీస్‌గఢ్‌కు భూ పరిహారం చెల్లించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, ఆ రాష్ట్రం నుంచి నిరభ్యంతర పత్రం (ఎన్‌వోసీ) త్వరగా జారీ అయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, ప్రధానమంత్రి కృషి సించాయ్ యోజన (పీఎంకేఎస్‌వై) కింద ఇంటిగ్రేటెడ్ సమ్మక్కసాగర్ ప్రాజెక్టు-సీతారామ ఎత్తిపోతల పథకానికి రూ.5,183 కోట్లు, మోడికుంట వాగుకు రూ.392 కోట్లు, చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.171 కోట్లు, చనాకా-కొరాటా బ్యారేజీకి రూ.103 కోట్లు మంజూరు చేయాలని కోరారు. ఇక 2026 డిసెంబరు 11 నుంచి 22 వరకు జరగనున్న ప్రతిష్ఠాత్మక 8వ ఎడిషన్ ఖేలో ఇండియా గేమ్స్ పోటీలను నిర్వహించే అవకాశం తెలంగాణకు ఇచ్చినందుకు ప్రధానికి సీఎం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్‌లో జరిగే వేడుకల ప్రారంభ, ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఆహ్వానించారు. 2002లో జాతీయ క్రీడలు, 2007లో ప్రపంచ మిలిటరీ క్రీడలను విజయవంతంగా నిర్వహించిన చరిత్ర తెలంగాణకు ఉందని చెప్పారు.

ఖేలో ఇండియా మస్కట్ ఆవిష్కరణ

ఈ క్రీడల నిర్వహణకు తెలంగాణ నుంచి రూ.203 కోట్ల నిధులు

తెలంగాణ క్రీడా చరిత్రలో.. ఖేలో ఇండియా ఒక మైలురాయి

రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

లోగోను ఆవిష్కరించిన మాండవీయ



ప్రజా దీవెన, న్యూఢిల్లీ : తెలంగాణలో డిసెంబరు 11 నుంచి 22 వరకు నిర్వహించనున్న 8వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2026 రాష్ట్ర క్రీడా చరిత్రలో ఒక మైలురాయిగా నిలవనున్నాయని క్రీడల మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఈ పోటీల నిర్వహణ కోసం కేంద్ర ప్రభుత్వం కేటాయించిన రూ.21 కోట్లకు తోడు రాష్ట్ర ప్రభుత్వం రూ.203.13 కోట్లు కేటాయించిందని తెలిపారు. ఈ నిధులతో పోటీల నిర్వహణతోపాటు రాష్ట్రంలోని స్టేడియాల్లో శాశ్వత మౌలిక వసతులు కల్పించనున్నట్లు వెల్లడించారు. శనివారం న్యూఢిల్లీలో ఖేలో ఇండియా యూత్ గేమ్స్ లోగో, మస్కట్‌ను కేంద్ర క్రీడల మంత్రి మన్సుఖ్ మాండవీయ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులు వాకిటి శ్రీహరి, ఉత్తమ్‌కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం వాకిటి శ్రీహరి మీడియాతో మాట్లాడుతూ.. ఈసారి పోటీల్లో మొత్తం 27 క్రీడాంశాలు ఉండగా, తెలంగాణ సంప్రదాయ క్రీడ కర్రసామును కూడా చేర్చినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా 7వేల మందికి పైగా క్రీడాకారులు, 1,200 మంది కోచ్‌లు, సహాయక సిబ్బంది పాల్గొననున్నారని చెప్పారు. హైదరాబాద్‌తోపాటు హన్మకొండ, కరీంనగర్, ఖమ్మం, నిజామాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో పోటీలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు.

ఓపీఎస్ కోసం రేపు ఉద్యోగుల సామూహిక సెలవు

1.50 లక్షల మందికి పైగా ఇప్పటికే దరఖాస్తు : స్థిత ప్రజ్ఞ

ప్రజా దీవెన, హైదరాబాద్ : పాత పెన్షన్ పథకం (ఓపీఎస్) పునరుద్ధరణ కోసం కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం (సీపీఎస్) ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 17న సామూహిక సెలవు పెట్టనున్నారని తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ యూనియన్ (టీఎస్‌సీపీఎస్‌ఈయూ) అధ్యక్షుడు స్థితప్రజ్ఞ చెప్పారు. మొత్తం 2.60 లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయుల్లో అత్యవసర సేవలకు 45 వేల మందిని మినహాయించి.. మిగతా 2.15 లక్షల మంది సామూహిక సెలవులో పాల్గొంటారన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించి మూడేళ్లు పూర్తయిన సందర్భంగా.. ఈ నెల 17న రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయులు సామూహిక సెలవులు పాటిస్తారన్నారు. అన్ని జిల్లా కేంద్రాల్లో భారీగా 'ధర్మ దీక్షలు' నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే 1.5 లక్షల మందికి పైగా ఉద్యోగులు 'సామూహిక సెలవు' కోసం దరఖాస్తులు ఇవ్వడం తమ ఉద్యమానికి లభిస్తున్న విశేష స్పందనకు నిదర్శనమన్నారు. ప్రతి ఉద్యోగి, ఉపాధ్యాయుడు దీనిలో పాల్గొనాలని స్థితప్రజ్ఞ పిలుపునిచ్చారు. 'నవంబరు 17న సామూహిక సెలవు పాటిస్తాం' అని కుండపోత వర్షం కురుస్తున్నా.. ఆగస్టు 23న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో జరిగిన జన జాగరణ సభ తీర్మానాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుకు యూనియన్ ప్రధాన కార్యదర్శి కల్వరి శ్రీకాంత్ సారథ్యంలోని ప్రతినిధి బృందం ఆదివారం అందజేసింది. ఈ సందర్భంగా యూనియన్ నేతలు మాట్లాడుతూ.. మన రాష్ట్రంతోపాటు కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో 'ఓపీఎస్' పునరుద్ధరణ ఉద్యోగుల ప్రధాన ఆకాంక్షగా ఉందన్నారు. ఇతర రాష్ట్రాల మాదిరే తెలంగాణ సర్కారు కూడా సీపీఎస్ రద్దుకు తక్షణ చర్యలు చేపట్టాలని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని సీఎం రేవంత్ నిలబెట్టుకోవాలని చెప్పారు. 'ఒక సీపీఎస్ ఉద్యోగి తన వేతనంలో 11.5 శాతం ఆర్థిక భారం భరిస్తున్నా, పదవీ విరమణ తర్వాత గౌరవ ప్రదమైన పెన్షన్ లేదు. సరైన వైద్య భద్రత లేకపోవడం ఉద్యోగులకు జరుగుతున్న తీవ్ర అన్యాయం' అని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, 'సామూహిక సెలవు' ఉద్యమానికి ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డితోపాటు వివిధ ఉపాధ్యాయ సంఘాలు మద్దతునిచ్చాయి. నల్లగొండలో జరిగే ధర్మదీక్షలో స్వయంగా ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి పాల్గొననున్నారు.

కాంగ్రెస్ 'చలో ఢిల్లీ' వాయిదా

26న అన్ని రాష్ట్రాల రాజధానుల్లో రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ : ఏఐసీసీ

ప్రజా దీవెన, న్యూఢిల్లీ : ఓట్ చోరీ అంశంపై ఈ నెల 25, 26 తేదీల్లో చేపట్టదలచిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ వాయిదా వేసుకుంది. 26న రాజ్యాంగ దినోత్సవం ఉన్నందున తమ కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు, ఆ రోజు దేశంలోని అన్ని రాష్ట్రాల రాజధానుల్లో రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ నిర్వహించనున్నట్లు పేర్కొంది. దీంతోపాటు తొలగించిన ఓట్లపై బూత్ స్థాయి తనిఖీలు, గ్రామ స్థాయిలో 'ఓట్ బచావో.. దేశ్ బచావో' పేరిట గ్రామసభలు నిర్వహించనున్నట్లు తెలిపింది. ఈ మేరకు ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ అన్ని రాష్ట్రాల పీసీసీ అధ్యక్షులకు, ఇన్‌చార్జులకు సర్క్యులర్ జారీ చేశారు. ఓట్ చోరీ వ్యతిరేక ఉద్యమంలో భాగంగా రోజువారీగా వివిధ కార్యక్రమాలు చేపట్టాలంటూ సర్క్యులర్‌లో ఆదేశించారు. ఈ నెల 22 దాకా డీసీసీల స్థాయిలో సమావేశాలు నిర్వహించి ఓట్ రక్షక్‌లను నియమించాలని, క్షేత్రస్థాయి క్యాడర్‌కు దీనిపై శిక్షణ ఇవ్వాలని పేర్కొన్నారు. అనంతరం ఈ నెల 22 నుంచి 30 వరకు ఓట్ రక్షక్‌ల ద్వారా బూత్‌లను సందర్శించి తొలగించిన ఓట్లను పరిశీలించాలని, దానిని మండల పార్టీ అధ్యక్షులు పర్యవేక్షించాలని సూచించారు. ఇక ఈ నెల 29 నుంచి డిసెంబరు 15 వరకు గ్రామ స్థాయిలో 'ఓట్ బచావో.. దేశ్ బచావో' పేరిట గ్రామసభలు నిర్వహించాలన్నారు.

60రోజుల గృహనిర్బంధంలో సోనమ్ వాంగ్‌చుక్!

శ్రీనగర్, నవంబరు 15: సోనమ్ వాంగ్‌చుక్‌ను 60రోజుల పాటు గృహనిర్బంధంలో ఉంచారు. రాబోయే లడఖ్ అటానమస్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్(ఎల్‌ఏహెచ్ డీసీ) ఎన్నికలకు వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనల నేపథ్యంలో లేహ్ యంత్రాంగం ఈ ఆంక్షలు విధించింది. ఆయన బహిరంగ సభలు, ర్యాలీలు లేదా నిరసన కార్యక్రమాల్లో పాల్గొనడానికి వీలు లేదు. డిసెంబర్ 4న హిల్ కౌన్సిల్ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వాంగ్‌చుక్, స్థానిక సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి. చలికాలంలో వేలాదిమంది స్థానికులు వలస వెళ్తారని, దీనివల్ల ఓటర్లు తమ ఓటుహక్కును కోల్పోయే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. 2019లో కేంద్రపాలిత ప్రాంతంగా ఏర్పడిన తర్వాత లడఖ్‌లో జరుగుతున్న తొలి ప్రధాన ఎన్నికలివి.

తయారీ ప్రక్రియలోనే లోపాలకు చెక్!

అప్పుడే రక్షణ రంగంలో స్వయం సమృద్ధి: రాజ్‌నాథ్ సింగ్

చిన్నపొరపాటు కూడా సైనిక కార్యకలాపాలకు పెనుముప్పు

అధునాతన పరికరాలు దేశీయంగా అభివృద్ధి చేసుకోవాలి

'ఎన్‌డీఈ-26'ను వర్చువల్‌గా ప్రారంభించిన రక్షణమంత్రి

ఏరోస్పేస్, రక్షణ రంగాల్లో అగ్రగామి తెలంగాణ: శ్రీధర్ బాబు



ప్రజా దీవెన, హైదరాబాద్ : దేశ రక్షణ రంగంలో స్వావలంబన సాధించాలంటే ఆయుధాలు, క్షిపణులు, యుద్ధ విమానాలను దేశీయంగా తయారు చేయడమే కాకుండా.. వాటి నాణ్యత, భద్రత, విశ్వసనీయతను నిర్ధారించే నాన్ డిస్ట్రక్టివ్ టెస్టింగ్ (ఎన్‌డీటీ) సాంకేతిక పరిజ్ఞానాన్ని దేశీయంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఇండియన్ సొసైటీ ఫర్ నాన్ డిస్ట్రక్టివ్ టెస్టింగ్ (ఐఎస్ఎన్‌టీ) ఆధ్వర్యంలో ఆదివారం హైటెక్స్‌లో జరిగిన 'నాన్ డిస్ట్రక్టివ్ ఎవాల్యుయేషన్ అండ్ ఎనేబ్లింగ్ టెక్నాలజీస్ (ఎన్‌డీఈ--2026)' 36వ జాతీయ సదస్సు, ఎన్‌డీటీపై జరుగుతున్న అంతర్జాతీయ సింపోజియం 'ఏరోఎన్‌డీటీ-2026' సదస్సును రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రక్షణ రంగంలో స్వయం సమృద్ధి సాధించడం దేశ భద్రతకు సంబంధించిన వ్యూహాత్మక అవసరమని పేర్కొన్నారు. మానవ శరీరంలోని అంతర్గత పరిస్థితులు తెలుసుకునేందుకు ఎక్స్ రే, అల్ట్రాసౌండ్ పరీక్షలు ఉపయోగపడినట్లుగానే, పారిశ్రామిక, రక్షణ రంగాల్లో ఎన్‌డీఈ సాంకేతికత కీలకపాత్ర పోషిస్తుందని వివరించారు. క్షిపణుల అభివృద్ధి, నౌకా నిర్మాణం, ఏరోస్పేస్ ఇంజినీరింగ్, రాడార్ వ్యవస్థల వంటి రంగాల్లో భారత్ గణనీయమైన పురోగతి సాధించిందని, దేశీయ సాంకేతికతతో రూపొందించిన 'ఐఎన్ఎస్ విక్రాంత్' దేశ సాంకేతిక సామర్థ్యానికి ప్రతీకగా నిలిచిందని అన్నారు. అయితే, రక్షణ వ్యవస్థలు ఎంత ఆధునికంగా, సంక్లిష్టంగా మారుతున్నాయో.. వాటి నాణ్యత, విశ్వసనీయతను నిర్ధారించాల్సిన బాధ్యత కూడా అంతే పెరుగుతోందని హెచ్చరించారు. చిన్నపాటి లోపం కూడా రక్షణ పరికరాల పనితీరును ప్రభావితం చేస్తుందని, అత్యంత కీలక సమయాల్లో సైనికుల విజయాన్ని కూడా ఇది ప్రమాదంలోకి నెట్టవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో తయారీ ప్రక్రియలోనే లోపాలు తలెత్తకుండా నివారించే నాణ్యతా సంస్కృతిని పెంపొందించాలని సూచించారు. అత్యాధునిక ఎన్‌డీటీ సాంకేతికత, ప్రత్యేక సెన్సార్లు, సంబంధిత సాఫ్ట్‌వేర్‌లను దేశీయంగా అభివృద్ధి చేసుకోవడం ద్వారా విదేశాలపై ఆధారపడటాన్ని తగ్గించాలని పిలుపునిచ్చారు.

1500కు పైగా ఏరోస్పేస్ ఎంఎస్ఎంఈలు: శ్రీధర్‌బాబు

కార్యక్రమంలో విశిష్ట అతిథిగా ప్రత్యక్షంగా పాల్గొన్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు.. 'ఎన్‌డీఈ- 2026' డిజిటల్ వెర్షన్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఏరోస్పేస్, రక్షణ రంగాల్లో తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. 'మేడ్ ఇన్ తెలంగాణ' బ్రాండ్‌కు మరింత గుర్తింపును తీసుకొచ్చేందుకు తయారీ రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లోని అవకాశాలను అందిపుచ్చుకునేలా స్థానిక పరిశ్రమలను గ్లోబల్ మార్కెట్‌తో అనుసంధానం చేస్తున్నామన్నారు. టాటా బోయింగ్ ఏరోస్పేస్ సంస్థ తయారు చేస్తోన్న అపాచీ హెలికాప్టర్ల ఫ్యూజలేజ్‌లు, బోయింగ్ 737 విమానాల వర్టికల్ ఫిన్ నిర్మాణాలు సహా స్కైరూట్ ఏరోస్పేస్ వంటి అంతరిక్ష సాంకేతిక సంస్థల పురోగతిని ప్రస్తావించారు. తెలంగాణలో 1500కు పైగా ఏరోస్పేస్ రంగాలకు సేవలందించే చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ) ఉన్నాయని అన్నారు. 2024-25లో రాష్ట్ర మొత్తంఎగుమతుల్లో విమానాలు, అంతరిక్ష నౌకలు వాటి విడిభాగాలు 29.4 శాతం వాటాతో దాదాపు రూ. 63వేల కోట్ల విలువ కలిగి ఉన్నాయని తెలిపారు. రాబోయే రోజుల్లో ఎన్‌డీఈ నిపుణులకు మరింత డిమాండ్ ఉండనుందని, ఆ దిశగా రాష్ట్ర యువతను 'రెడీ టూ వర్క్ ఫోర్స్' గా తీర్చిదిద్దేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. హైదరాబాద్‌లో ఎన్‌డీఈ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయాలన్న ఐఎస్ఎన్‌టీ విజ్ఞప్తిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. మూడు రోజుల పాటు జరగనున్న సదస్సులో రెండు వేల మందికి పైగా ప్రతినిధులు పాల్గొంటుండగా, ఆయా సంస్థలు 100పైగా స్టాళ్లను ఏర్పాటు చేశాయి. సదస్సులో భాగంగా పలువురు శాస్త్రవేత్తలకు ఎన్‌డీటీ అవార్డులు, హెచ్ఏఎల్ మాజీ సీనియర్ మేనేజర్ విజయరాఘవన్‌కు ఐఎస్ఎన్‌టీ జీవితసాఫల్య పురస్కారాన్ని అందజేశారు.

సీతమ్మసాగర్‌పై కేంద్రంతో చర్చలు: తుమ్మల



ప్రజా దీవెన, అశ్వాపురం : సీతమ్మసాగర్ ప్రాజెక్టు పర్యావరణ అనుమతులకు సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి, నీటిపారుదల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నారని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని దుమ్ముగూడెం ఆనకట్ట ఎత్తు పెంపు పనులను మంత్రి పరిశీలించారు. అనంతరం విలేకరులతో తుమ్మల మాట్లాడారు. సీతమ్మసాగర్ ప్రాజెక్టు పూర్తయితే ఆనకట్ట వద్ద 36 టీఎంసీల నీటి నిల్వ, 350 మెగావాట్ల విద్యుదుత్పత్తితో పాటు ఉమ్మడి ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలకు గోదావరి జలాలను సరఫరా చేసేందుకు వీలుంటుందన్నారు. సమ్మక్క బ్యారేజీ వద్ద అదనంగా 3-4 టీఎంసీల నీటిని నిల్వచేసుకునే అవకాశాలను కూడా పరిశీలిస్తున్నామని చెప్పారు.

పాక్ ప్రమేయంతో రైల్వే లైన్‌పై పేలుడు

మహిళ సహా ఇద్దరి అరెస్టు

ప్రజా దీవెన, జైసల్మీర్ : రాజస్థాన్‌లోని శ్రీగంగానగర్ జిల్లా 50జీబీ గ్రామం వద్ద రైల్వే ట్రాక్‌పై ఈ నెల మూడో తేదీన చోటు చేసుకున్న పేలుడు పాకిస్థాన్ ప్రమేయంతో జరిగిందని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. రాజస్థాన్ యాంటీ టెర్రరిజం స్క్వాడ్ అదనపు డీజీపీ దినేష్ వివరాలను వెల్లడించారు. ఈ కేసులో పంజాబ్‌లోని గురుదాస్‌పూర్‌కు చెందిన మహక్‌దీప్ కౌర్ (21), దవీందర్ సింగ్(23)లను అరెస్టు చేసినట్టు చెప్పారు. పాకిస్థాన్‌లో ఉండే షా అనే వ్యక్తి ఆ దేశ గూఢచారి సంస్థ ఐఎస్ఐకి ఏజెంటుగా పని చేస్తున్నాడని, రొమాంటిక్ సంబంధం పేరుతో కౌర్‌ను వలలో వేసుకొని ఈ దాడికి ప్రోత్సహించాడని తెలిపారు. ఇందుకు రూ. 2.23 లక్షలు చెల్లించాడని వివరించారు. పంజాబ్ పోలీసులు గురుదాస్‌పూర్ లో సోదాలు జరిపి నిందితుల వద్ద నుంచి రెండు విదేశీ పిస్టళ్లు, 46 తూటాలు, రూ. 30వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. కౌర్‌కు రెండేళ్ల క్రితం వివాహం జరిగింది. కొంతకాలానికేభర్త కరణ్‌వీర్‌సింగ్ నుంచి విడిపోయింది. 2025 ఫిబ్రవరిలో కరణ్‌వీర్ మాదక ద్రవ్యాల కేసులో అరెస్టయ్యాడు. జైలు నుంచే అతడు మళ్లీ కౌర్‌తో సంబంధాలు పెట్టుకొని పాకిస్థాన్‌లోని లవ్లీ అనే వ్యక్తితో మాట్లాడాలని చెప్పాడు. ఆ లవ్లీయే ఆమెను షాకు పరిచయం చేశాడు.

భారత్‌ను అవమానిస్తే నవ్వుతారా?

రాహుల్ గాంధీపై కిరెన్ రిజిజు పరోక్ష విమర్శలు

ప్రజా దీవెన, న్యూఢిల్లీ : భారత్‌ను విదేశీయులు అవమానిస్తుంటే ఎవరైనా నవ్వుతారా? అంటూ కేంద్ర మంత్రి కిరెన్ రిజిజు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై పరోక్ష విమర్శలు గుప్పించారు. హైదరాబాద్‌లో జరిగిన భారత్ సమ్మిట్-2026లో ఇటలీ రాజకీయ నేత, యూరోపియన్ సోషలిస్టుల పార్టీ ప్రధాన కార్యదర్శి జియాకోమో ఫిలిబెక్ 'ఓటు చోర్.. గద్దీ ఛోడ్'అంటూ చేసిన వ్యాఖ్యలకు రాహుల్ నవ్వుతూ చప్పట్లు కొట్టడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై స్పందించిన రిజిజు.."విదేశీయులు భారత్‌ను అవమానిస్తున్నప్పుడు ఎవరైనా నవ్వడం చూశారా? విదేశాలకు వెళ్లి భారత్‌ను అవమానించే భారతీయుల గురించి నేను మాట్లాడటం లేదు"అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

న్యూయార్క్‌కు ఎయిర్ఇండియా సర్వీసులు పునఃప్రారంభం

న్యూఢిల్లీ, నవంబరు 15: భారత్ నుంచి అమెరికాలోని న్యూయార్క్‌కు ఎయిర్ఇండియా నాన్‌స్టాప్ విమాన సర్వీసులను పునఃప్రారంభించింది. ఢిల్లీ, ముంబయి నుంచి న్యూయార్క్‌కు వెళ్లే నాలుగు మార్గాల్లోనూ తిరిగి నేరుగా విమానాలను నడుపుతున్నట్లు ఆదివారం ప్రకటించింది. గతంలో గగనతల ఆంక్షలు, ప్రాంతీయ ఉద్రిక్తతల కారణంగా విమాన మార్గాలు ప్రభావితం కావడంతో... రోమ్‌లో ఇంధనం నింపుకొనేందుకు సాంకేతిక విరామం ఇవ్వాల్సి వచ్చింది. ఈ కారణంగా ఢిల్లీ, ముంబయిల నుంచి న్యూయార్క్‌లోని జాన్ ఎఫ్ కెన్నడీ (జేఎఫ్‌కే), నెవార్క్ (ఈడబ్ల్యూఆర్) విమానాశ్రయాలకు వెళ్లేందుకు ప్రయాణ సమయం దాదాపు 22 గంటలు పట్టేది. ప్రస్తుతం పరిస్థితులు అనుకూలించడంతో ఈ విరామం లేకుండానే నేరుగా విమానాలను నడుపుతోంది. దీంతో ప్రయాణ సమయం ఐదు గంటల వరకు తగ్గనుంది. సుమారు 17 గంటల్లోనే గమ్యస్థానానికి చేరుకోవచ్చు.

మరణ శిక్ష నిషేధానికి వ్యతిరేకంగా యూఎన్‌లో భారత్ ఓటు

193 సభ్య దేశాల్లో 133 అనుకూలం

న్యూయార్క్, నవంబరు 15: మరణ శిక్ష అమలుపై ప్రపంచవ్యాప్తంగా తాత్కాలిక నిషేధం విధించాలని కోరుతూ ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని భారత్ వ్యతిరేకించింది. మెక్సికో ఈ తీర్మానాన్ని ప్రతిపాదించింది. ఇటీవల ఐరాసలో ఈ తీర్మానంపై ఓటింగ్ నిర్వహించగా.. మొత్తం 193 సభ్య దేశాలకు 182 దేశాలు పాల్గొన్నాయి. ఇందులో 133 దేశాలు తీర్మానానికి అనుకూలంగా, 33 దేశాలు వ్యతిరేకంగా ఓటేయగా.. మరో 16 దేశాలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి. ప్రతి సార్వభౌమ దేశానికి సొంత న్యాయ వ్యవస్థను, నేరాలకు తగిన శిక్షలను నిర్ణయించుకునే హక్కు ఉందని భారత్ స్పష్టం చేసింది. మరణ శిక్షపై అంతర్జాతీయంగా ఏకాభిప్రాయం లేదని.. భారత న్యాయ వ్యవస్థలో కఠిన విచారణ ప్రక్రియ తర్వాతే అత్యంత అరుదైన కేసుల్లో మాత్రమే మరణశిక్ష విధిస్తారని వెల్లడించింది. భారత్‌తో పాటు పాకిస్థాన్, చైనా, అమెరికా, జపాన్, ఇరాన్, ఇరాక్, బ్రహ్మైన్, ఖతార్, సౌదీ అరేబియా, మాల్దీవులు, ఒమన్ తదితర దేశాలు తీర్మానాన్ని వ్యతిరేకించాయి.

కాంగ్రెస్ 181 సీట్లు అడుగుతోంది: అఖిలేశ్

న్యూఢిల్లీ, నవంబరు 15: యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 181 స్థానాల్లో పోటీ చేయాలని కోరుకుంటోందని సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధినేత అఖిలేశ్ యాదవ్ వెల్లడించారు. ఢిల్లీలో శనివారం జరిగిన హిందుస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తాము ఎన్ని సీట్లలో పోటీ చేయాలనే దానిపై ఇప్పటికే ఓ నిర్ణయానికి వచ్చామని, ఎస్పీ, ఇండియా కూటమి కలిసికట్టుగా అధికార బీజేపీని ఓడిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) అధినేత్రి మాయావతితో పొత్తు పెట్టుకునే ఆలోచన ఉందా అన్న ప్రశ్నకు, ఓ కూటమిలో కొనసాగుతూ ఇతర పొత్తుల గురించి ఆలోచించబోనని బదులిచ్చారు. రానున్న ఎన్నికల్లో అయోధ్య రామాలయ విరాళాల చోరీ ప్రధానాంశంగా మారనుందన్నారు. కాగా, 403 స్థానాలున్న యూపీ అసెంబ్లీలో గత ఎన్నికల్లో కాంగ్రెస్ కేవలం 2 సీట్లే గెలిచింది.

ఆత్మగౌరవాన్ని అంగట్లో అమ్మేశారు

ఆ రెండు పార్టీల్లో హుందాతనం.. గౌరవం కరువు

గాంధీలకు బాడీ గార్డులా సీఎం రేవంత్‌రెడ్డి

అమిత్ చెప్పులు మోసిన రాష్ట్రానికి చెందిన ఓ కేంద్రమంత్రి

ఎక్స్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్



ప్రజా దీవెన, హైదరాబాద్ : తెలంగాణ కాంగ్రెస్, బీజేపీ నేతల్లో వారి పదవులకు తగ్గట్లు ఉండాల్సిన హుందా తనం, గౌరవం కరువయ్యాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అభిప్రాయపడ్డారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఎక్స్నే పోస్టు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి గాంధీలకు బాడీగార్డులా వ్యవహరిస్తున్నారని, రాహుల్ గాంధీ బైక్ వెంట కాంగ్రెస్ మంత్రులు, పీసీసీ అధ్యక్షుడు పరుగులు తీయడం అవమానకరమన్నారు. తెలంగాణకు చెందిన ఒక కేంద్ర మంత్రి అమిత్ షా చెప్పులను మోస్తే, బీజేపీ రాష్ట్ర అధ్య క్షుడు ఆయన కాళ్లు మొక్కుతున్నాడని ఎద్దేవా చేశారు. కాంగ్రె స్, బీజేపీ నేతలు ప్రజలు ఇచ్చిన పదవుల గౌరవాన్ని దిగజా ర్చేలా ప్రవర్తిస్తున్నారని... కాంగ్రెస్, బీజేపీ నేతల తీరు అత్యంత సిగ్గుచేటు, అవమానకరమని "ట్వీట్ చేశారు. జాతీయ పార్టీల నేతల వ్యవహార శైలి తెలంగాణ ఆత్మగౌర ×ు వాన్ని దెబ్బతీసేలా కొన సాగుతోంది. తెలంగాణ ఆవిర్భావమే ఆత్మగౌరవ పునాదులపై జరిగింది. ఈ రెండు జాతీయ పార్టీలకు ఆ విలు వ ఎప్పటికీ అర్థం కాదని కేటీఆర్ ట్వీట్లో పేర్కొన్నారు. పద వుల గౌరవం కన్నా అదినాయకుల మెప్పే ముఖ్యమన్నట్లుగా కాంగ్రెస్ నేతలు వ్యవహరిస్తున్నారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గాంధీ కుటుంబానికి అంగరక్షకుడిలా మసలుకుంటు న్నారని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ బైక్ ర్యాలీ సందర్భంగా ముందున్నావ పై రాహుల్ గాంధీ వెళ్తుంటే.. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి వివేక్ వెంకటస్వామితో పాటు పలు వురు కాంగ్రెస్ నేతలు వెనుక పరిగెడుతూ వెళ్తున్న దృశ్యాలు నెట్టింట

ఓట్ చోర్, సంవిధాన్ చోర్.. కాంగ్రెస్సే

భారత్ సమ్మిట్‌కు దేశ వ్యతిరేక శక్తుల్ని తెచ్చారు

రాహుల్ క్షమాపణ చెప్పాలి : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు



ప్రజా దీవెన, హైదరాబాద్ : ఓట్ చోర్, సంవిధాన్ చోర్ కాంగ్రెస్ పార్టీయేనని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాలరాసిన చరిత్ర ఆ పార్టీదని ధ్వజమెత్తారు. భారత్ సమ్మిట్‌కు జార్జ్ సోరోస్ నిధులు ఇచ్చారని, వాటితో దేశ వ్యతిరేక శక్తుల్ని తీసుకొచ్చారని ఆరోపించారు. సమ్మిట్‌లో పాల్గొని దేశ వ్యతిరేక వ్యాఖ్యలు చేసిన ప్రతి ఒక్కరిపై బీజేపీ తెలంగాణ తరఫున ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యాన్ని అవమానించినందుకు రాహుల్ గాంధీ దేశ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఆదివారం తెలంగాణ బీజేపీ అన్ని అనుబంధ శాఖల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాంచందర్‌రావు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం లేదంటూ రాహుల్‌గాంధీ చేస్తున్న విమర్శలను తిప్పికొట్టారు. స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు ఎక్కువ మద్దతు లభించినా.. నెహ్రూ ప్రధాని కావడం మొదటి ఓటు చోరీ అని విమర్శించారు. 1969లో అధికారం కోసం ఇందిరా గాంధీ కాంగ్రెస్ పార్టీని చీల్చారని, 1975లో ఎమర్జెన్సీ విధించి లక్షలాది మందిని జైళ్లలో పెట్టి రాజ్యాంగాన్ని కాలరాశారని గుర్తు చేశారు. భారత్ సమ్మిట్‌లో ఒక ఇటలీ ప్రతినిధి ఓట్ చోర్...గద్దీ చోడ్ అంటూ వ్యాఖ్యలు చేయడం దేశ సార్వభౌమత్వాన్ని అవమానించడమేనని మండిపడ్డారు. విదేశాలకు వెళ్లి భారత్‌ను డెడ్ ఎకానమీ అని విమర్శించిన రాహుల్‌గాంధీ... ఇప్పుడు విదేశీయులను భారత గడ్డపైకి పిలిపించి వ్యతిరేక వ్యాఖ్యలు చేయించారని ధ్వజమెత్తారు. భారత్‌కు వ్యతిరేకంగా వ్యాసాలు రాసిన నార్వే జర్నలిస్టు హెల్లె లిగ్ సహా మరికొందరికి కేంద్ర ప్రభుత్వం చివరి నిమిషంలో వీసాలు రద్దు చేయడం సరైన చర్యేనని సమర్థించారు. భారత్ సమ్మిట్‌లో పాల్గొన్న ప్యాట్రిక్ గాస్పర్డ్(ఓపెన్ సొసైటీ ఫౌండేషన్స్ మాజీ అధ్యక్షుడు), గిలౌమ్ లాంగ్(ఈక్వెడార్ మాజీ విదేశాంగ మంత్రి), నికా కోవాచ్(స్లోవేనియా) బెర్ట్ కోయెండర్స్(డచ్ మాజీ విదేశాంగ మంత్రి), బెర్ట్ కోయెండర్స్ (డచ్ మాజీ విదేశాంగ మంత్రి) వంటి వారంతా జార్జ్ సోరోస్ నెట్‌వర్క్‌తో సంబంధం ఉన్నవారేనని, అక్కడినుంచి నిధులు పొందిన వారేనని వివరించారు. భారతదేశంలో అశాంతి సృష్టించడమే వీరి లక్ష్యమని పేర్కొన్నారు. కాగా, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల ఎన్‌రోల్‌మెంట్‌ను వేగవంతం చేయాలని అన్ని విభాగాలకు రాంచందర్‌రావు సూచించారు. బీజేపీలో జాతీయ స్థాయిలో 22అనుబంధ విభాగాలున్నాయని, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా కూడా ఈ విభాగాల పనితీరుకు ఎంతో ప్రాధాన్యం ఇస్తారని తెలిపారు. రాష్ట్రస్థాయిలోనూ ఇప్పుడున్న వాటికి అదనంగా మరో ఐదారు విభాగాలు ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందన్నారు. మాజీ సైనికులు, న్యాయవాదులు, వ్యాపారులు, ఐటీ, సోషల్ మీడియా, ఉపాధ్యాయులు, విద్యారంగ నిపుణులు, వైద్యులు, సాంస్కృతిక విభాగాల ద్వారా సమాజంలోని వృత్తి నిపుణులు, మేధావులను పార్టీతో అనుసంధానించి ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

నక్సల్స్ హింసకు నష్టపోయింది గిరిజనులే

ఇది గత ప్రభుత్వాల తప్పిదమే
గిరిజనుల ఓటు హక్కుల్నీ హరించారు
గడ్చిరోలిలో జనజాతీయ గౌరవ్ దివస్
వర్చువల్ పాల్గొని ప్రసంగించిన ప్రధాని మోడీ
రూ.3వేల కోట్లతో 246 అభివృద్ధి ప్రాజెక్టులు
‘ పార్లమెంట్ ప్రాంగణంలో నివాళులర్పించిన రాష్ట్రపతి, ప్రధాని



న్యూఢిల్లీ: దేశంలో నక్సల్స్ హింస కారణంగా అత్యధికంగా నష్టపోయింది గిరిజన సమాజమేనని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో నివసించే గిరిజనుల భద్రత, హక్కులను గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయని విమర్శించారు. నక్సల్స్ చేతుల్లో గిరిజను లు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ అప్పన ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. మహారాష్ట్ర లోని గడ్చిరోలిలో ఆదివారం నిర్వహించిన జనజాతీయ గౌరవ్ దివస్ కార్యక్రమంలో ప్రధాని మోడీ వర్చువల్గా ప్రసంగించారు. గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు భగవా న్ బిర్సా ముండా 151వ జయంతి సందర్భంగా ఈ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడు తూ, గిరిజనులు ఎప్పుడూ అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడారని పేర్కొన్నారు. అయితే నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో గిరిజనులు తీవ్ర హింసను ఎదుర్కొన్నారని తెలిపారు. నక్సల్స్ గిరిజనులకు ఓటు హక్కును కూడా వినియోగించుకునే అవకాశం లేకుండా చేశారని, అయినప్ప టికీ గత ప్రభుత్వాలు మౌనంగా ఉ ండిపోయాయని విమర్శిం చారు. గతంలో దేశంలోని దాదాపు 125 జిల్లాలు మావోయి స్టు ప్రభావానికి గురయ్యాయని మోడీ గుర్తుచేశారు. వందలాది హింసాత్మక ఘటనల్లో వేలాది మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారని, వారిలో గిరిజనుల సంఖ్య అధికంగా ఉందని తెలిపారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పిన మోడీ.. గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం లక్షకోట్ల రూపాయలకు పైగా నిధులు కేటాయిం చినట్లు వెల్లడించారు. పేదరిక నిర్మూలనలో భాగంగా ‘భాగంగా దాదాప జీ50 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడటం సాధించిన ప్రధాన విజయాల్లో ఒకటని పేర్కొన్నారు.

రూ.3 వేల కోట్లతో 246 అభివృద్ధి ప్రాజెక్టులు

జనజాతీయ గౌరవ్ దివస్ సందర్భంగా గడ్చిరోలిలో దాదాపు రూ.3,000 కోట్ల విలువైన 246 అభివృద్ధి ప్రాజెక్టుల ను ప్రధానిమోడీ ప్రారంభించారు. వీటిలో 178 ప్రాజెక్టులను ప్రారంభించగా, మరో 73 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. గరజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు 38ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రారంభిం చారు. ప్రధానమంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పీఎం-జన్ మన్) కింద 100 బహుళ ప్రయోజన కేంద్రాలను కూడా ప్రారంభించారు. కాగా, న్యూఢిల్లీలోని పార్లమెంట్ కాంప్లెక్స్ వద్ద ధరి అబా భగవాన్ బిర్సాముండా చిత్రపటానికి పూలమాలలు వేసి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధాని నరేంద్ర మోడీ నివాళులర్పించారు.

భగ్గుమన్న బహ్రైయిన్

మూడు రోజుల వ్యవధిలో ఇది రెండో దాడి
ఇరాన్ వద్ద ఇంకా 2,500 క్షిపణులు
అమెరికా నిఘా సంస్థల అంచనా

న్యూఢిల్లీ : గల్ఫ్ దేశం బహ్రెయిన్ ఆదివారం పేలుళ్లతో దద్దరిల్లింది. ఇరాన్పై అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధాన్ని ముగించే ఒప్పందంపై అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో.. బహ్రెయిన్లోని అల్-రిఫా హెలికాప్టర్ స్థావరం వద్ద ఉన్న అమెరికా వైమానిక రక్షణ రేడార్ లక్ష్యంగా దాడి చేసినట్టు టెహ్రాన్ పేర్కొంది. దీనిపై ఆరు డ్రోన్లతో దాడి చేసినట్టు ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్జీసీ) తెలిపిందని ఇరాన్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని ప్రెస్ టీవీ తెలిపింది. మూడు రోజుల వ్యవధిలో బహ్రెయిన్లోని అమెరికా సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ ఇలా దాడి చేయడం ఇది రెండోసారి. కాగా, బహ్రెయిన్లోని అమెరికా సైనిక స్థావరంపై ఇరాన్ వైమానిక దాడుల ను తమ రక్షణ వ్యవస్థలు అడ్డుకుని ధ్వంసం చేశాయని బహ్రెయిన్ ప్రకటించింది. ఈ దాడుల నేపథ్యంలో ప్రజలు ఎత్తయిన ప్రదేశాలను వదిలి వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని హెచ్చరికలు జారీచేసినట్టు తెలిపింది. కాగా, అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్పై వైమానిక దాడులు ప్రారంభించి తొమ్మిది నెలలవుతోంది. ఇరాన్ సైనిక మౌలిక సదుపాయాలపై అమెరికా-ఇజ్రాయెల్ నెలల తరబడి విడతలవారీగా దాడులు చేస్తూనే ఉన్నాయి. అయినప్పటికీ ఇరాన్ వద్ద ఇంకా 1,500 నుంచి 2,500 క్షిపణుల వరకూ ఉన్నాయని అమెరికా నిఘా సంస్థలు భావిస్తున్నాయి. వాల్ స్ట్రీట్ జర్నల్ నివేదిక ఆధారంగా ఈ అంచనా వేశాయి. అయితే భూగర్భ స్థావరాల్లో నిల్వ ఉ ంచిన, ప్రయోగానికి సిద్ధంగా ఉన్న క్షిపణుల సంఖ్యను గుర్తించడం కష్టం కాబట్టి.. ఈ అంచనాలపై పూర్తి స్పష్టత రాలేదని అమెరికా అధికారులు తెలిపారు. ఇజ్రాయెల్ సైనిక అధికారులు కూడా ఇరాన్ వద్ద 1,500 కంటే ఎక్కువ బాలిస్టిక్ క్షిపణులు ఉన్నాయని అంచనా వేస్తున్నారు. ఇరాన్ సైనిక శక్తి దాదాపు నాశనమైందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇతర అధికారులు చేసిన ప్రకటనలకు, అమెరికా నిఘా వర్గాల నివేదిక పూర్తి విరుద్ధంగా ఉంది.

హోర్ముజ్లో 20 లక్షల బ్యారెళ్ల చమురు సముద్రం పాలు

ప్రపంచ నౌకయానానికి కీలకమైన హోర్ముజ్ జలసంధిలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. సముద్ర మందుపాతర తగిలి 20 లక్షల బ్యారెళ్ల చమురును రవాణా చేస్తున్న భారీ నౌక సముద్రంలో మునిగిపోయిందని ఇరాన్కు చెందిన ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్(ఐఆర్జీసీ) ఆదివారం ప్రకటించింది. హోర్ముజ్ జలసంధి దక్షిణ భాగంలోని అనధికార మార్గంలో ప్రయాణిస్తున్న రెండు చమురు రవాణా నౌకలు మందుపాతరలను ఢీకొట్టాయని, దీంతో పేలుడు సంభవించి మంటలు చెలరేగాయని ఐఆర్జీసీ పేర్కొంది. ఆ రెండు నౌకల్లో ఒకదాంట్లో 20 లక్షల బ్యారెళ్ల చమురు ఉందని వెల్లడించింది.

వ్యవసాయంలో సరికొత్త సాంకేతికత

మట్టి పరీక్షకు స్మార్ట్ఫోన్!
చిటికెడు మట్టితో భూసారం గుట్టు!
మట్టిని చదివే ఆధునిక సాంకేతికత!
పంటకు ఏ ఎరువో చెప్పే ఏఐ!
వ్యవసాయంలో సరికొత్త టెక్నాలజీ..
మట్టి నుంచి తెగులు వరకు!
‘కిసాన్ తక్’ సదస్సులో ప్రధాని మోదీ చెప్పింది వీటి గురించే

న్యూఢిల్లీ : గ్లూకోమీటర్ స్ట్రిప్పై ఒక్క చుక్క రక్తం వేస్తే క్షణాల్లో మనిషి శరీరంలోని చక్కెర స్థాయిలను చెప్పేస్తుంది. బొటనవేలంత పరిమాణంలో ఉండే పల్స్ ఆక్సిమీటర్ను వేలికి పెట్టుకుంటే.. శరీరంలో ఆక్సిజన్ స్థాయి ఎంత ఉందో ఇట్టే వెల్లడిస్తుంది. మరి వీటిలాగే చిటికెడు మట్టిని పట్టిచూసి అందులోని సారం గురించి చెప్పటం సాధ్యమేనా? సాధ్యమే అంటోంది ఆధునిక సాంకేతికత. మనదేశంలో ఇప్పటికే ఇలాంటి టెక్నాలజీలు కొన్ని అందుబాటులో ఉన్నాయి కూడా.. ఈ నెల 12న కిసాన్ తక్ భారత్ అగ్రికల్చర్ కాన్ఫరెన్స్లో ప్రధాని మోదీ చెప్పింది కూడా వీటి గురించే. మొబైల్ ఫోన్ తెరపై చిటికెడు మట్టి వేస్తే.. అందులో మొక్కలకు అవసరమైన నైట్రోజన్, ఫాస్పరస్, కార్బన్ మూలకాల సారం ఎంతశాతం ఉందో క్షణాల్లో చెప్పేస్తుందని మోదీ తెలిపారు. ఆయన ప్రకటనపై సోషల్ మీడియాలో భిన్నవాదనలు జరుగుతున్నప్పటికీ.. మనదేశంలో దాదాపు అలాంటి టెక్నాలజీలు ప్రస్తుతం ఉన్నాయి. క్షేత్రస్థాయిలో మరీ అత్యద్భుతమైన ఫలితాలను ఇవ్వకపోయినా.. భవిష్యత్తులో భూసార పరీక్షలు ఎలా ఉండబోతున్నా యనేందుకు ఇవి ఉదాహరణగా నిలుస్తున్నాయి.

గ్రాము మట్టితో..క్షణాల్లో భూసార పరీక్ష

ఐఐటీ బాంబేకు చెందిన శాస్త్రవేత్త డాక్టర్ రాజుల్ పాట్కర్ భూసార పరీక్ష (సాయిల్ టెస్ట్)ల కోసం ‘న్యూట్రీసెన్స్’ అనే ఒక పరికరాన్ని తయారు చేశారు. గ్లూకోమీటర్ తరహాలోనే పనిచేసే ఈ పరికరం ఒకే ఒక్క గ్రాము తడి మట్టిని పరీక్షించి దానిని సేకరించిన పొలంలో ఎలాంటి ఎరువు మూలకాలు ఎంత శాతం ఉ న్నాయి? ఎలాంటి పంట వేస్తే మంచిది? అదనంగా పంటకు ఇంకా ఎలాంటి బయటి ఎరువులు వాడాలి అనే ఆరు రకాల ఫలితాలను క్షణాల్లో మొబైల్ యాప్ ద్వారా చెప్పేస్తుంది. గ్లూకోమీటర్ స్ట్రిప్ లాంటిదే ఈ పరికరానికి కూడా ఉంటుంది. దానిపై మట్టిని వేయగానే.. దానిపై ఉండే ఎలక్ట్రోడ్లు ఆ మట్టిలోని నైట్రేట్, హైడ్రోజన్ ఆయాన్లను గ్రహించి మృత్తికలను గుర్తిస్తాయి. ఈ పరికరా న్ని ఇప్పటికే ప్రయోగాత్మకంగా 8 రాష్ట్రాల్లో దాదాపు 15,000 మంది రైతులు వాడి చూశారు. ఈ పరికరం లోని సాయిల్ పీహెచ్ సెన్సార్ పనితీరును ఐఈఈఈ సెన్సార్స్ జర్నల్, ప్రెసిషన్ అగ్రికల్చర్ జర్నల్ ప్రశంసిం చాయి. దీనిద్వారా ఒకసారి భూసార పరీక్ష చేయటానికి రూ.300 ఖర్చవుతుందని రాజుల్ పాట్కర్ తెలిపారు.

ఇన్ఫ్రారెడ్ లైట్తో భూసార పరీక్ష

ఐఐటీ కాన్పూర్ పరిశోధకులు కూడా భూసార పరీక్ష కోసం ‘భూ పరీక్షక్’ అనే పరికరాన్ని తయారుచేశారు. ఇది పొడిమట్టిని పరీక్షించి ఫలితాలను తెలుపుతుంది. 5 గ్రాముల మట్టిపై ఈ పరికరాన్ని ఉంచితే.. అందులోని ఇన్ఫ్రారెడ్ కిరణాలు ఆ మట్టిపై పడతాయి. ఆ మట్టిలో ఉండే ఎరువు మూలకాలు.. ఈ కిరణాలను శోషించుకుం టాయి. అయితే, భిన్న మూలకాలు ఇన్ఫ్రారెడ్ కిరణాలను భిన్నరకాలుగా శోషించుకుంటాయి. ఆ శోషణలోని తేడాల ఆధారంగా ఈ పరికరం ఫలితాలను ఇస్తుంది. 90సెకన్ల వ్యవధిలో మొబైల్ యాప్ ద్వారా ఫలితాలు తెలుస్తాయి. ఈ పరికరంతో స్మార్ట్ ఫోన్కు బ్లూటూత్తో అనుసంధానమవుతుంది. ఐకార్-వరి పరిశోధనా కేంద్రం కూడా ‘భూ విజన్’ పేరుతో ఇలాంటి పరికరాన్నే అభివృద్ధి చేసింది. ఇది 30 నిమిషాల్లో 12 రకాల భూసార పరీక్ష ఫలితాలు ఇస్తుంది. ఈ ప్రయోగ ఫలితాలు ‘ప్లానెట్ సైన్స్’ జర్నల్లో ప్రచురితమయ్యాయి. నేషనల్ పెస్ట్ సర్వేలెన్స్ సిస్టమ్ (ఎన్పీఎస్ఎస్) కూడా ఇలా ఆకు చిత్రం ఆధారంగా తెగులును గుర్తించే ‘ప్లాంటిక్స్’ అనే యాప్ను రూపొందించింది. ఇది 73 రకాల పంటలకు సోకే 436 రకాల తెగుళ్లను గుర్తిస్తుందని ఇక్రిశాట్ వెల్లడించింది. ఈ యాప్ను ఇప్పటికే 3 కోట్లమంది మొబైళ్లలో డౌన్లోడ్ చేసుకున్నట్లు తెలిపింది. అయితే, ఈ యాప్ కొన్ని తెగుళ్ల తీవ్రతను సరిగ్గా గుర్తించటం లేదని ఎక్స్టెన్షన్ ఎడ్యుకేషన్ అనే భారతీయ జర్నల్ పేర్కొంది. పంటలకు సోకుతున్న తెగుళ్లు, పొలాల్లోని మృత్తిక రకాల గురించి రైతులు మొబైల్ ఫోన్ల ద్వారాతెలుసుకోవటం పెరుగుతోందని నోబెల్ పురస్కార గ్రహీత మైకేల్ క్రెమెర్ తెలిపారు. భూసార పరీక్షలు, పంట సలహాలు, తెగుళ్లపై ముందస్తు హెచ్చరికలు, రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు తదితర అన్ని అంశాలను ఒకేచోట అందించేందుకు ఈ ఏడాది ఫిబ్రవరి 17న కేంద్ర ప్రభుత్వం ‘భారత్ విస్తార్’ అనే ఏఐ ప్లాట్ఫామ్ను, యాప్ను అందుబాటులోకి తెచ్చిం ది. వీటిలో ఉన్న ‘భారతి’ అనే వాయిస్ అసిస్టెంట్తో నేరు గా మాట్లాడి రైతులు తమ సందేహాలను నివృత్తి చేసు కోవ చ్చు. భారత్ విస్తార్లో 155261 అనే హెల్ప్లైన్ నంబర్ కూడా ఉంది. కాగా, వ్యవసాయ రంగంలో సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్పటికీ.. వాటిని వినియో గించటంలో రైతులు వెనుకంజ వేస్తున్నారు. ఇప్పటికీ గ్రామాల్లో ఒక రైతు తన పొలంలో రెండు బస్తాల ఎరువు వేస్తే.. పక్క రైతు కూడా రెండు బస్తాలు వేస్తున్నాడు తప్ప.. నిజంగా తన పొలానికి ఎంత ఎరువు అవసరం అనే విషయాన్ని తెలుసుకోటం లేదని కిసాన్ తక్ సదస్సులో మోదీ అన్నారు.

పనిచేస్తూనే ఉంటా!

రాజకీయాల నుంచి తప్పుకునే ప్రసక్తే లేదు

రిటైర్మెంట్ వార్తలను కొట్టిపారేసిన నితిన్ గడ్కరీ

నాగూర్: రాజకీయాల నుంచి వైదొలగబోతు న్నట్లు వస్తున్న వార్తలను కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ బండిం చారు. తాను రాజకీయాల నుంచి తప్పుకునే ఆలోచనలో లేవని, తన పని తాను కొనసాగిస్తాన ని స్పష్టం చేశారు. యువతకు అవకాశాలు కల్పించాలని గతంలో చేసిన వ్యాఖ్యలను కొందరు తప్పుగా అర్థం చేసుకుని పదవి విరమణ వార్తలు ప్రచారం చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. నాగ్పూర్లో మీడియాతో మాట్లాడుతూ.. గడ్కరీ తన రిటైర్మెంట్ వార్తలపై స్పందించారు. వయసు పెరుగుతున్న నేపథ్యంలో యువతను సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని తాను సూచించానని.. అయితే దానిని రాజకీయా ల నుంచి తప్పుకోవాలనే నిర్ణయంగా చిత్రీకరించడం సరికాదన్నారు. ఒకతరం మదో తరానికి బాధ్యతలు, అనుభవం, విలువలు అందించడం నిరంతర ప్రక్రియాలని ఆయన పేర్కొన్నారు. నాగ్పూర్లోని లక్ష్మణరావు మంకర్ ట్రస్ట్ నిర్వహిస్తున్న విద్యా కార్యక్రమాల నేపథ్యంలో ఈ పదవీ విరమణ ప్రచారం ప్రారంభమైంది. ఈ ట్రస్ట్ కార్యక్రమాల్లో యువ నాయకత్వానికి ప్రాధాన్యత విస్వాలని, కొత్త తరానికి తరానికి బాధ్య బాధ్యతలు అప్పగించాలని తాను సూచించినట్లు వివరించారు. తన వ్యాఖ్యలు ఎ మాజిక సేవా కార్యక్రమాలకు మాత్రమే సంబందించినవని, రాజకీయాలకు సంబంధం లేదని స్పష్టం చేశారు. సామా ఇక సేవా కార్యక్రమాల్లో యువతకు బాధ్యతలు అప్పగించడం అవసరమని గడ్కరీ అభిప్రాయపడ్డారు. అనుభవజ్ఞుల మార్గదర్శకత్వంలో కొత్త తరం నాయకత్వం ఎదగాలని సూచించారు. అదే సమయంలో కేంద్ర మంత్రిగా తన బాధ్యతలను కొనసాగిస్తూ రహదారుల నిర్మాణం, వ్యవసాయం, నీటి సంరక్షణ వంటి రంగాల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

శీతాకాల సమావేశాలకు వేళాయె

ఈ శీతాకాల సమావేశాల్లోనే డీలిమిటేషన్ బిల్లు
మహిళలకు మూడో వంతు రిజర్వేషన్లతో లోక్సభ స్థానాల సంఖ్య 850కి పెంపు.. అన్ని రాష్ట్రాల అసెంబ్లీల సంఖ్యాబలం కూడా..



న్యూఢిల్లీ: పార్లమెంటు శీతాకాల సమావేశాలు డిసెంబరు మొదటి వారంలో ప్రారంభమయ్యే అవకాశాలున్నాయి. ఈ సమావేశాల్లోనే నియోజకవర్గాల పెంపుతో లింకున్న మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదింపజేసుకోవాలని మోదీ ప్రభుత్వం గట్టి పట్టుదలతో ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు ఆదివారం తెలిపాయి. అలాగే ఉభయసభల నిర్వహణ తేదీలపై అత్యున్నత స్థాయిలో కసరత్తు జరుగుతోందని వెల్లడించాయి. ఈ రాజ్యాంగ సవరణ బిల్లు ప్రకారం.. ప్రస్తుత లోక్సభ స్థానాల సంఖ్యను 543 నుంచి 850కి పెంచి మహిళలకు మూడో వంతు రిజర్వేషన్ను అమలు చేస్తారు. రాష్ట్రాల అసెంబ్లీల సంఖ్యాబలాన్ని కూడా పెంచి మహిళా రిజర్వేషన్ అమలుతో 2029లో లోక్సభ, అసెంబ్లీలకు ఒకేదఫా ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే సభలో మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం. ఇంత మద్దతు పొందలేకపోవడంతో గత ఏప్రిల్లో ఈ బిల్లు లోక్సభలో వీగిపోయింది. అదీగాక.. సార్వత్రిక ఓటర్ల జాబితాల సమగ్ర సవరణ (సర్)ను ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. సీఈసీ జ్ఞానేశ్కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. విపక్షాలకు, ప్రభుత్వానికి నడుమ ఘర్షణ వాతావరణం నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో బిల్లు ఎంతవరకు ఆమోదం పొందుతుందన్నదానిపై అనుమానాలు నెలకొన్నాయి. 543 మంది సభ్యుల లోక్సభలో 361 మంది ఎంపీలు మద్దతివ్వాలి. సభలో ఇప్పుడు మూడు ఖాళీలున్నాయి. 540 మంది ఎంపీలు మాత్రమే ఉన్నారు. ఎన్డీఏకి 320 మంది సభ్యుల బలముంది. ఇండీ కూటమి పార్టీల మద్దతు తప్పనిసరి. అయితే డీఎంకే, శివసేన-యూబీటీ, ఎన్సీపీ-ఎస్పీతో పాటు మరికొన్ని చిన్న పార్టీల మద్దతు సాధించి పార్లమెంటులో బిల్లుకు ఆమోదం పొందాలన్నది ప్రభుత్వ వ్యూహంగా కనబడుతోంది. 15 నుంచి 18 ఓట్ల మెజారిటీతో బిల్లు ఆమోదం పొందే అవకాశాలున్నాయని సీనియర్ మంత్రి ఒకరు నమ్మకంగా చెప్పారు. సర్పై ఆందోళనలతో వర్షాకాల సమావేశాలు తుడిచిపెట్టుకుపోయిన నేపథ్యంలో పార్లమెంటు అసలు సజావుగా నడుస్తుందనేది ప్రశ్న. కాగా.. వర్షాకాల సమావేశాలు ఆగస్టు 13న నిరవధికంగా వాయిదాపడ్డాయి. 94 రోజులు దాటినా ఇంతవరకు వాటిని ప్రొరోగ్ చేయలేదు. 2008లో కూడా యూపీఏ హయాంలో 87 రోజులపాటు ప్రొరోగ్ చేయకుండా ఆపారు. మోదీ ప్రభుత్వం దీనిని దాటేసింది. పునర్విభజన బిల్లును తక్కువ సమయంలో ఆమోదింపజేసుకోవాలంటే.. ప్రొరోగ్ చేయకుండా ఉంటే.. సమావేశాల ఏర్పాటుకు రెండ్రోజులు నోటీసిస్తే సరిపోతుంది. అదే కొత్తగా ప్రత్యేక సమావేశాలు ఏర్పాటుచేయాలంటే రెండు వారాల ముందు నోటీసు ఇవ్వాల్సి ఉంటుంది. శీతాకాల సమావేశాలను డిసెంబరు మొదటి వారంలో ప్రారంభించాలనుకుంటే.. ప్రభుత్వం ఒకట్రెండు రోజుల్లో పార్లమెంటు వర్షాకాల సమావేశాలను ప్రొరోగ్ చేసే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

ప్రాసిక్యూషన్ భయం అక్కర్లేదు

సర్ ముసాయిదాలో పేర్లు గల్లంతైన వారు ఫారం-6తో అప్లై చేసుకోవచ్చు

సుప్రీంకోర్టులో ఈసీ అఫిడవిట్

న్యూఢిల్లీ: గత ఓటర్ల జాబితాలో నమోదై ఉండి, ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) సందర్భంగా విడుదల చేసిన ముసాయిదా జాబితాలో పేర్లు గల్లంతైన వారు.. తిరిగి ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని ఎన్నికల సంఘం(ఈసీ) స్పష్టం చేసింది. ఇలా దరఖాస్తు చేసుకున్న వారిపై ప్రాసిక్యూషన్ (చట్టపరమైన విచారణ/క్రిమినల్ చర్యలు) చేపట్టబోమని సుప్రీంకోర్టుకు సమర్పించిన అఫిడవిట్లో తెలిపింది. గతంలో ఓటర్లుగా నమోదైనప్పటికీ, సర్ ప్రక్రియలో భాగంగా విడుదల చేసిన ముసాయిదా ఓటర్ల జాబితాలో పేర్లు కనిపించకపోవడంతో ఫారం6 ద్వారా మళ్లీ దరఖాస్తు చేస్తే.. ప్రజాప్రాతినిధ్య చట్టం 1950లోని సెక్షన్ 31 కింద చర్యలు తీసుకుంటారనే ఆందోళనలు తమ దృష్టికి వచ్చాయని ఈసీ పేర్కొంది. ఈ అపోహలను తొలగించేందుకు స్పష్టత ఇచ్చినట్లు తెలిపింది. అయితే, దరఖాస్తుదారుడి పేరు ఏ ఇతర పార్లమెంటరీ లేదా అసెంబ్లీ నియోజకవర్గ ఓటర్ల జాబితాలో ఉండకూడదని షరతు విధించింది. ఏఎస్ఎస్ డీ(చిరునామాలో లేని, వలసపోయిన) ఓటర్లను సైతం ఎన్నికల జాబితాలో చేర్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఈసీ తెలిపింది. ఈ క్రమంలో జాబితాలో పేర్లు గల్లంతైన వారు తాము నివసించే చోటే ఈఆర్వో లేదా ఏఈఆర్వో లేదా బీఎల్వోకు ఎన్యుమరేషన్ ఫారం సమర్పించేందుకు అనుమతించాలని రాష్ట్రాల సీఈవోలను ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొంది. ఎన్యుమరేషన్ ఫారం(అనెక్యూర్-ఏ)తోపాటు గతంలో ఎందుకు సమర్పించలేదన్న వివరణ (అనెక్యూర్-బి) తీసుకుంటున్నట్లు తెలిపింది.

ప్రజా దీవెన
సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

వికారాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

ఇద్దరు దుర్మరణం, మృత్యుఘోష మోగించిన కారు ఆటో ఢీకొన్న ఘటన



ప్రజా దీవెన, వికారాబాద్: పెళ్లి బాజాలు మోగాల్సిన ఇంట్లో వి షాదం అలుముకుంది. మరో రెం డు రోజుల్లో వివాహ బంధంతో కొత్త జీవితంలోకి అడుగుపెట్టా ల్సిన ఓ యువకుడు రోడ్డు ప్ర మాదంలో ప్రాణాలు కోల్పోయా డు. వికారాబాద్ జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం రెండు కు టుంబాల్లో తీరని శోకాన్ని నింపిం ది. బొంరాస్‌పేట్ మండలం నాందార్ పూర్ గ్రామ శివారులో తుంకిమె ట్ల నుంచి కోస్గి వెళ్లే రహదారిపై కారు, ఆటో ఎదురెదురుగా ఢీకొ న్నాయి. ఈ ప్రమాదంలో ఆటో లో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తు లు తీవ్రంగా గాయపడి అక్కడి కక్కడే మృతిచెందారు. మరో నలుగురికి తీవ్ర గాయాల య్యా యి. వారిలో ఒకరి పరిస్థితి విష మంగా ఉన్నట్లు సమాచారం. ప్రమాదంలో మృతిచెందిన వారి లో ఒకరికి మరో రెండు రోజుల్లో వివాహం జరగాల్సి ఉండటంతో కుటుంబ సభ్యులు కన్నీరు ము న్నీరవుతున్నారు. పెళ్లి ఏర్పాట్ల తో సందడిగా ఉండాల్సిన ఇంట్లో ఒక్కసారిగా విషాదం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసు లు వెంటనే ఘటనాస్థలికి చేరు కుని సహాయక చర్యలు చేపట్టా రు. క్షతగాత్రులను చికిత్స నిమి త్తం ఆసుపత్రికి తరలించారు. ఘ టనపై కేసు నమోదు చేసిన పోలీ సులు ప్రమాదానికి గల కారణా లపై దర్యాప్తు చేపట్టారు. ప్రమా దానికి సంబంధించిన పూర్తి వివ రాలు తెలియాల్సి ఉంది.

నర్సరీ నుండి 12వ తరగతి వరకు నిరంతర విద్య - పేద విద్యార్థులకు మేలు



శాలిగౌరారం : నర్సరీ నుండి 12వ తరగతి వరకు విద్యా విధానాన్ని స్వాగతిస్తున్నామని శాలిగౌరారం మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇందనూరు శ్రీను ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రపంచం అవసరాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేపడుతున్న విద్యా సంస్కరణలు రాష్ట్ర విద్యా రంగ రూపురేఖలను మార్చబోతున్నాయని ఆయన కొనియాడారు. 12వ తరగతి వరకు నిరంతర విద్యతో పేద విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని, ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

ఎరుపెక్కిన నల్లగొండ..

ఎర్రజెం డాల ప్రభంజనం, కదం తొక్కిన వేలాది మంది రైతులు, నినాదా లతో మార్మోగిన పురవీధులు

రైతు మహాప్రదర్శనతో దద్దరిల్లిన విప్లవాల ఖిల్లా



ప్రజా దీవెన, నీలగిరి: విప్లవాల ఖిల్లా నల్లగొండ మరోసారి ఎర్ర జెండాల రెపరెపలతో పులకించి పోయింది. రైతాంగ పోరాటాల చ రిత్రను గుర్తుచేస్తూ వేలాది మంది రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజాసంఘాల ప్రతినిధులు నిర్వ హించిన మహాప్రదర్శన జిల్లా కేం ద్రాన్ని ఉద్యమాల హోరుతో హో రెత్తించింది. అఖిల భారత రైతు సంఘం 36వ జాతీయ మహాస భల సందర్భంగా ఆదివారం ని ర్వహించిన ఈ భారీ ప్రదర్శన న ల్లగొండ చరిత్రలో మరో మైలు రా యిగా నిలిచింది.ఒకవైపు ఎర్ర జెండాల రెపరెపలు.. మరోవైపు రైతాంగ నినాదాల హోరు.. ఇంకో వైపు సంప్రదాయ కళారూపాల సందడి.. ఇలా పట్టణంలోని ప్ర ధాన వీధులన్నీ ఉద్యమోత్సా హంతో కళకళలాడాయి. మర్రిగూ డ బైపాస్ నుంచి ఎన్జీ కళాశాల వరకు సుమారు నాలుగు కిలో మీటర్ల మేర రెండు గంటలకు పై గా సాగిన ఈ మహాప్రదర్శనలో వేలాదిమంది పాల్గొని రైతాంగ ఐ క్యతను చాటిచెప్పారు. తెలం గా ణ సాయుధ రైతాంగ పో రాటాని కి పురిటిగడ్డగా, భూమి కోసం.. భుక్తి కోసం సాగిన చారి త్రాత్మక ఉద్యమాలకు సాక్షిగా నిలిచిన నల్లగొండలో ఈ ప్రదర్శ న ప్రత్యేక ప్రాధాన్యతను సంత రించుకుం ది. నాటి వీర తెలంగా ణ రైతాంగ పోరాట స్ఫూర్తి నేటి రైతాంగ ఉ ద్యమాల్లోనూ కొనసా గుతోందనే సందేశాన్ని ఈ భారీ ప్రదర్శన చాటిచెప్పింది.



దింసా నృత్యాలు.. కోలాటాలు.. ఎడ్లబండ్ల సందడి

మహాప్రదర్శనలో సంప్రదాయ కళారూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆదివాసీ, గిరిజన కళాకారుల దింసా నృత్యాలు, మహిళల కోలాటాలు, పురుషుల చెక్కభజనలు, చిరుత భజనలు, డప్పుల దరువులు, డీజే సప్పుల తో పట్టణ వీధులు మారుమోగా యి. గ్రామీణ వ్యవసాయ సం స్కృతికి ప్రతీకగా నిలిచిన అ లం కరించిన ఎడ్లబండ్ల ప్రదర్శన చూ పరులను విశేషంగా ఆకట్టుకుం ది.ప్రదర్శనకు ముందుభాగంలో రె డ్‌షర్ట్ వాలంటీర్లు క్రమశిక్షణతో నిర్వహించిన కవాతు ప్రత్యేక ఆ కర్షణగా నిలిచింది. ఎర్రజెండాలు చేతబూనిన రైతులు, కార్మికులు, ప్రజాసంఘాల కార్యకర్తలు నినా దాలతో ముందుకు సాగుతుంటే పట్టణమంతా ఉద్యమ వాతావర ణం నెలకొంది.

కార్పొరేట్ ఆధిపత్యంపై నిరసన గళం

వ్యవసాయ రంగంపై కార్పొరేట్ సంస్థల ఆధిపత్యాన్ని నిరసిస్తూ ప్రదర్శనలో వినూత్న నిరసన కా ర్యక్రమాలు చేపట్టారు. అంబానీ, అదానీ, ప్రధాని మోదీ పేర్లతో ఏ ర్పాటు చేసిన భారీ దిష్టిబొమ్మను దగ్ధం చేసి తమ నిరసనను వ్య క్తం చేశారు. రైతుల సమస్యలు, వ్యవసాయ రంగం ఎదుర్కొం టు న్న సవాళ్లు, ప్రభుత్వ విధానాల పై తమ వ్యతిరేకతను నినాదాల రూపంలో వినిపించారు. కార్పొరే ట్ శక్తుల పెత్తనం నుంచి వ్యవసా య రంగాన్ని కాపాడాలనే సందే శంతో రూపొందించిన ప్రదర్శన లు ప్రజల దృష్టిని ఆకర్షించాయి.

మహాప్రదర్శనకు ప్రజాసంఘాల ఘన స్వాగతం

రైతాంగ అగ్రనాయకులు ముం దుండి నడిపించిన ఈ ప్రదర్శన కు నల్లగొండ పట్టణంలోని పలు ప్రజాసంఘాలు ఘన స్వాగతం పలికాయి. యూటీఎఫ్, సీఐటీ యూ, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ త దితర సంఘాల నాయకులు, కా ర్యకర్తలు రహదారుల వెంట ని లబడి రైతులకు స్వాగతం పలి కారు. పూలవర్షం కురిపిస్తూ ప్రద ర్శనలో పాల్గొన్న వారిని ఉత్సా హపరిచారు.

రైతాంగ ఐక్యతకు నిదర్శనంగా మహాప్రదర్శన

వేలాది మంది రైతులు ఒకే వేదిక పైకి వచ్చి తమ ఐక్యతను చాటి న ఈ మహాప్రదర్శన అఖిల భార త రైతు సంఘం 36వ జాతీయ మహాసభలకు విశేష ఉ త్సాహా న్ని తీసుకొచ్చింది. సంప్రదాయ సంస్కృతి, గ్రామీణ జీవన వైభ వం, పోరాట చరిత్ర, రైతాంగ హ క్కుల నినాదాలు ఒకే వేదికపై ఆవిష్కృతమయ్యాయి.మొత్తంగా నల్లగొండ పురవీధుల్లో సాగిన ఈ రైతాంగ మహాప్రదర్శన కేవ లం ఒక ఊరేగింపుగా కాకుండా.. రైతుల ఐక్యతను, హక్కుల సాధ న పట్ల వారి పట్టుదలను చాటిచె ప్పిన భారీ ప్రదర్శనగా నిలిచింది. నాటి సాయుధ పోరాటాల స్ఫూ ర్తిని గుర్తుచేస్తూ నేటి రైతాంగ స మస్యలపై పోరాటానికి సమాయ త్తం కావాలనే సందేశాన్ని ఈ ప్రదర్శన ప్రతిధ్వనింపజేసింది.

ఎర్రజెండా పోరాట వారసత్వాన్ని కాపాడుకోవాలి

కార్పొరేట్ అనుకూల విధానాలతో వ్యవసాయ రంగానికి నష్టం

కేంద్ర ప్రభుత్వ విధానాలపై బృందా కారత్ విమర్శలు --మహిళా రైతులకు గుర్తింపు, భూసంస్కరణలు అమలుకు డి మాండ్



ప్రజా దీవెన, నల్లగొండ: నల్లగొండ గడ్డపై జరిగిన తెలంగాణ సాయు ధ రైతాంగ పోరాట వారసత్వా న్ని మతతత్వ రాజకీయాలకు ఆపాదించే ప్రయత్నాలను తిప్పికొట్టాలని మాజీ పార్లమెంట్ సభ్యురాలు, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జాతీయ నాయకురాలు బృందా కారత్ పిలుపునిచ్చారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదల హక్కుల కోసం కిసాన్ సభ తొమ్మిది దశాబ్దాలుగా పోరాడుతోందని పేర్కొన్నారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల ప్రాంగణంలో 36వ అఖిల భారత కిసాన్ సభ మహాసభల సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ చారిత్రాత్మక మహాసభలకు హాజరైన రైతులు, ప్రతినిధులు, కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆదివాసీ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా 151వ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించారు. జల్, జంగిల్, జమీన్ హక్కుల కోసం ఆయన సాగించిన పోరాటాన్ని స్మరించుకున్నారు.

తెలంగాణ పోరాటం రైతాంగ విముక్తి కోసం సాగింది

కిసాన్ సభ ఏర్పడిన నాటి నుంచి 90 ఏళ్లుగా ఎర్రజెండా రైతులు, వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదల పక్షాన నిలిచిందని బృందా కారత్ అన్నారు. బ్రిటిష్ పాలకులు, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాల్లో రైతాంగాన్ని స్వాతంత్ర్య ఉద్యమంలో భాగస్వాములను చేసిన ఘనత కిసాన్ సభదేనన్నారు. కాశ్మీర్ నుంచి కేరళ వరకు, బెంగాల్‌లో తెభాగా పోరాటం నుంచి మహారాష్ట్రలో వార్లీ తిరుగుబాటు వరకు, దేశవ్యాప్తంగా జరిగిన రైతాంగ పోరాటాల్లో ఎర్రజెండా నాయకత్వం వహించిందని వివరించారు. నల్లగొండ జిల్లాలో నిజాం పాలనకు, భూస్వామ్య దేశ్‌ముఖ్‌ల దోపిడీకి, రజాకార్ల అండతో కొనసాగిన వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చరిత్రాత్మకమైందన్నారు. మూడు వేలకుపైగా గ్రామాలను భూస్వామ్య బంధనాల నుంచి విముక్తి చేసి, దున్నేవాడికి భూమి దక్కాలనే లక్ష్యంతో ఆ పోరాటం సాగిందని పేర్కొన్నారు. ఆ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమరయ్య, భూస్వామ్య శక్తులను ఎదిరించిన చాకలి ఐలమ్మ, పుచ్చలపల్లి సుందరయ్య, మల్లు స్వరాజ్యం తదితరుల సేవలను స్మరించుకున్నారు. నాలుగు వేల మంది అమరవీరుల త్యాగాలను కొనియాడుతూ లాల్‌సలాం ప్రకటించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని హిందూ, ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. అది మతపరమైన పోరాటం కాదని, భూస్వామ్య దోపిడీ నుంచి రైతాంగాన్ని విముక్తి చేయడానికి సాగిన లౌకిక పోరాటమని స్పష్టం చేశారు. ఆ పోరాట వారసత్వాన్ని మతతత్వ రాజకీయాల నుంచి కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

కార్పొరేట్లకు అనుకూలంగా ప్రభుత్వ విధానాలు

దేశంలో రాజ్యాంగం, ప్రజాస్వామ్య సంస్థలు, లౌకిక విలువలు, సమానత్వ సూత్రాలను బలహీనపరిచే విధానాలను కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తోందని బృందా కారత్ విమర్శించారు. విదేశీ కంపెనీలు, కార్పొరేట్ సంస్థలు, పెద్ద వ్యవసాయ వ్యాపార సంస్థలకు అనుకూలంగా వ్యవసాయ విధానాలు రూపొందిస్తున్నారని ఆరోపించారు. మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా రైతులు సాగించిన పోరాటంతో కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గాల్సి వచ్చిందని గుర్తుచేశారు. అయినప్పటికీ రైతుల ప్రయోజనాలను కార్పొరేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని అన్నారు. భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందం వల్ల వివిధ రంగాల రైతులకు నష్టం కలిగే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. రైతులతో చర్చించకుండా ఇటువంటి ఒప్పందాలపై ముందుకు వెళ్లడం సరికాదన్నారు. ఆ ఒప్పందాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ పరిణామాలు, యుద్ధాల ప్రభావంతో ధరలు పెరుగుతున్నాయని చెబుతున్న ప్రభుత్వం, ప్రజలపై పడుతున్న భారాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రేషన్ దుకాణాల ద్వారా బియ్యం, పప్పులు, నూనెలు, ఇతర నిత్యావసర వస్తువులను సబ్సిడీపై అందించాలని కోరారు.

రైతు ఆత్మహత్యలు ఆగాలంటే విధానాలు మారాలి

దేశంలోని పలు ప్రాంతాల్లో రైతులు కరువు, వరదలతో తీవ్రంగా నష్టపోతున్నారని బృందా కారత్ అన్నారు. తెలంగాణలో కరువు పరిస్థితులు, పంట నష్టాలు రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. పంట నష్టానికి అందుతున్న పరిహారం సరిపోవడం లేదని, మరోవైపు బీమా కంపెనీలు లాభాలు పొందుతున్నాయని విమర్శించారు. రైతులకు పూర్తిస్థాయిలో పరిహారం అందించాలని, బీమా సంస్థల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఎన్‌సీఆర్‌బీ గణాంకాల ప్రకారం గత 12 ఏళ్లలో దేశంలో లక్షన్నర వ్యవసాయ సంబంధిత ఆత్మహత్యలు నమోదయ్యాయని ఆమె ప్రస్తావించారు. వ్యవసాయ సంక్షోభం తీవ్రతకు ఇవి నిదర్శనమన్నారు. గ్రామీణ పేదలు, భూమిలేని కూలీలు, చిన్న రైతులకు ఉపాధి హామీ పథకం జీవనాధారంగా ఉండేదని, ఆ పథకాన్ని బలహీనపరిచే చర్యలు సరికావన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించి, కూలీలకు పని కల్పించాలని డిమాండ్ చేశారు.

స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం మద్దతు ధర

కార్పొరేట్ సంస్థలకు ప్రభుత్వ విధానాలు అండగా నిలుస్తుండగా రైతులకు మాత్రం తగిన ప్రయోజనాలు అందడం లేదని బృందా కారత్ ఆరోపించారు. అదానీ వంటి కార్పొరేట్ సంస్థలు భారీ లాభాలు ఆర్జిస్తున్నాయని, రైతులకు ఏడాదికి రూ.6 వేల ఆర్థిక సాయం అందిస్తూ ప్రభుత్వం గొప్పగా ప్రచారం చేసుకుంటోందని విమర్శించారు. రైతులకు అందుతున్నది దానం కాదని, ప్రజాధనంతో అమలు చేస్తున్న పథకమని వ్యాఖ్యానించారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని, డీజిల్ ధరలను నియంత్రించాలని, విద్యుత్ ప్రైవేటీకరణను నిలిపివేయాలని కోరారు. స్మార్ట్ మీటర్ల పేరుతో రైతులపై అదనపు భారం మోపవద్దన్నారు.

భూసంస్కరణలు చేపట్టి భూమిలేని వారికి భూమి ఇవ్వాలి

దేశంలో భూమి పంపిణీలో అసమానతలు పెరుగుతున్నాయని బృందా కారత్ పేర్కొన్నారు. గత నాలుగు దశాబ్దాల్లో భూమి కలిగిన కుటుంబాల మధ్య అసమానతలు తీవ్రంగా పెరిగాయని వివరించారు. అత్యధిక ఆదాయం కలిగిన 20 శాతం గ్రామీణ కుటుంబాల చేతుల్లో 75 శాతానికి పైగా భూమి కేంద్రీకృతమైందని, మరోవైపు ఐదు ఎకరాల కంటే తక్కువ భూమి ఉన్న చిన్న రైతులు వ్యవసాయ సంక్షోభంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అప్పుల భారం కారణంగా రైతులు భూములను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భూగరిష్ట పరిమితి చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని, భూమిలేని పేదలకు భూమి పంపిణీ చేయాలని, సమగ్ర భూసంస్కరణలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

మహిళలను రైతులుగా గుర్తించాలి

వ్యవసాయ పనుల్లో సగానికి పైగా మహిళలు భాగస్వాముల వుతున్నప్పటికీ వారికి రైతులుగా గుర్తింపు లభించడం లేదని బృందా కారత్ అన్నారు. మహిళలను ప్రభుత్వ రికార్డుల్లో కుటుంబ సహాయకులుగా పేర్కొనడం సరికాదన్నారు. వ్యవసాయంలో కీలక పాత్ర పోషిస్తున్న మహిళలకు భూమిపై హక్కులు కల్పించాలని, ప్రభుత్వ పథకాలు, విధానాల్లో సమాన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. మహిళా రైతులకు ప్రత్యేక గుర్తింపు కల్పించి, అన్ని ప్రభుత్వ పత్రాల్లో వారిని రైతులుగానే నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

ఆదివాసీల హక్కులను కాలరాయొద్దు

అభివృద్ధి ప్రాజెక్టుల పేరుతో లక్షలాది హెక్టార్ల సాగుభూమిని సేకరిస్తూ రైతులను నిర్వాసితులను చేస్తున్నారని బృందా కారత్ విమర్శించారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం అందాల్సిన పరిహారాన్ని కూడా పలుచోట్ల నిరాకరిస్తున్నారని అన్నారు. ఈ ప్రక్రియలో ఆదివాసీలు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. అటవీ హక్కుల చట్టం అమలును విస్మరిస్తూ పోడు రైతులకు భూమి పట్టాలు ఇవ్వడం లేదని విమర్శించారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసీల హక్కుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామసభల అధికారాలను గౌరవించాలని, అటవీ హక్కుల చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీలను ఆక్రమణదారులుగా పరిగణించి తొలగింపులకు పాల్పడవద్దని, అటవీ హక్కుల చట్టంతోపాటు సంబంధిత చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని కోరారు.

పోరాట వారసత్వాన్ని కొనసాగించాలి

దేశవ్యాప్తంగా రైతులు, వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదలు తమ హక్కుల కోసం పోరాడుతున్నారని బృందా కారత్ అన్నారు. అణచివేత ఉన్నచోట ప్రతిఘటన ఉంటుందని పేర్కొంటూ, రైతాంగ ఉద్యమాలకు సంఘీభావం తెలిపారు. ఎర్రజెండా కేవలం ఒక రాజకీయ గుర్తు కాదని, న్యాయం, సమానత్వం, శ్రమజీవుల దోపిడీ విముక్తి కోసం సాగుతున్న పోరాటానికి ప్రతీక అని అభివర్ణించారు. కార్పొరేట్ అనుకూల, రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని పిలుపునిస్తూ అఖిల భారత కిసాన్ సభ 36వ మహాసభలు జయప్రదం కావాలని ఆకాంక్షించారు.

యాదగిరిగుట్టకు పోటెత్తిన భక్తులు

నర్సన్న ధర్మదర్శనానికి 4, స్పెషల్ దర్శనానికి గంటన్నర సమయం

సండే ఒక్కరోజే వ్రతాలు జరిపించుకున్న 1,314 మంది దంపతులు

ప్రజా దీవెన యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. కార్తీకమాసానికి తోడు ఆదివారం తోడవడంతో.. రాష్ట్ర నలుమూలల నుండి ఆలయానికి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. దీంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిశాయి. రద్దీ కారణంగా నారసింహుడి ధర్మదర్శనానికి 4 గంటలు, స్పెషల్ దర్శనానికి గంటన్నరకు పైగా సమయం పట్టిందని భక్తులు తెలిపారు. భక్తులు ఎక్కువ శాతం సొంత కార్లలో రావడంతో.. భక్తుల వాహనాలతో పార్కింగ్ ప్రదేశం నిండిపోయింది. దీంతో వాహనాలను హెలీప్యాడ్, వాహన పూజల ప్రాంగణానికి డైవర్షన్ చేసి పార్కింగ్ సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు చేపట్టారు. మరోవైపు కార్తీకమాసం సందర్భంగా కార్తీక పూజలు నిర్వహించుకుని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. సత్యనారాయణస్వామి వ్రతాలు, కార్తీక దీపాలు వెలిగించి, శివకేశవులకు రుద్రాభిషేకం, లక్షబిల్వార్చన పూజలు జరిపించుకుని తరించారు.

ఒక్కరోజే వ్రతాలు జరిపించుకున్న 1,314 మంది జంటలు

హరిహర క్షేత్రమైన యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సత్యనారాయణస్వామి వ్రత పూజల్లో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అన్నవరం తర్వాత యాదగిరిగుట్ట ఆలయంలోనే భక్తులు అధిక సంఖ్యలో వ్రతాలు జరిపించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. అందుకనుగుణంగానే ఆదివారం యాదగిరి క్షేత్రంలో సత్యదేవుడికి భక్తులు పెద్ద సంఖ్యలో వ్రతాలు నిర్వహించుకున్నారు. ఆదివారం ఒక్కరోజే 1,314 మంది దంపతులు వ్రత పూజలు జరిపించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం 7 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆరు బ్యాచుల్లో వ్రతాలు నిర్వహించగా.. మొదటి బ్యాచ్ లో 300, రెండో బ్యాచ్ లో 255, మూడో బ్యాచులో 267, నాలుగో బ్యాచ్ లో 257, ఐదో బ్యాచ్ లో 78, ఆరో బ్యాచ్ లో 47, పాతగుట్టలో 110 కలిపి మొత్తం 1,314 మంది దంపతులు వ్రతాలు నిర్వహించుకుని మొక్కలు చెల్లించుకున్నారు. కేవలం వ్రతాల నిర్వహణ ద్వారా ఆలయానికి ఆదివారం ఒక్కరోజే రూ.13.14 లక్షల ఆదాయం సమకూరింది.



ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా పథకం ద్వారా ప్రజా ప్రభుత్వం భరోసా

పేద కుటుంబాలకు ఆర్థిక రక్షణ కవచంగా (IKJBP) 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం'

దేశంలోనే వినూత్న సంక్షేమ కార్యక్రమానికి తెలంగాణ ప్రజా ప్రభుత్వం శ్రీకారం

నవంబర్ 19న ముఖ్యమంత్రి శ్రీ ఏ.రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం

సూర్యాపేట జిల్లాలో సుమారు 3 లక్షల 29 వేల 974 కుటుంబాలకు ఆర్థిక లబ్ధి చేకూరేలా కార్యాచరణ

అర్హుల గుర్తింపు, పారదర్శక నమోదు ప్రక్రియ పై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రత్యేక దృష్టి

ప్రజా దీవెన సూర్యాపేట/ కోదాడ: సూర్యాపేట జిల్లాలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం మరో ప్రతిష్టాత్మక సంక్షేమ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. కుటుంబానికి ఆధారంగా నిలిచే కుటుంబ పెద్దకు అనుకోని ప్రమాదం లేదా మరణం సంభవించినప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా కుంగిపోకుండా అండగా నిలిచేందుకు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం'లి ను ప్రవేశపెడుతోంది.

కుటుంబ పెద్దను కోల్పోయిన విషాద సమయంలో ఆ కుటుంబం జీవనోపాధి కోసం ఇతరులపై ఆధారపడకుండా, ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు రూ. 5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశం.ప్రతి కుటుంబానికి భరోసా కల్పించాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం రూపొందించిన ఈ పథకం రాష్ట్రంలోని లక్షలాది కుటుంబాలకు భవిష్యత్తుపై నమ్మకాన్ని కల్పించనుంది. మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని నవంబర్ 19న ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని అధికారికంగా ప్రారంభించనున్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి జీవిత బీమా రక్షణ కల్పించే దిశగా చేపట్టిన ఈ కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

కుటుంబానికి అండగా ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా భరోసా

సాధారణంగా కుటుంబంలో సంపాదించే వ్యక్తి అనారోగ్యం, ప్రమాదం లేదా ఇతర కారణాలతో మరణిస్తే ఆ కుటుంబం ఒక్కసారిగా అనేక సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. ముఖ్యంగా పేద కుటుంబాల్లో కుటుంబ పెద్ద మరణం ఆర్థికంగా తీవ్ర ప్రభావం చూపుతుంది. పిల్లల చదువులు, కుటుంబ సభ్యుల పోషణ, గృహ అవసరాలు, అప్పుల చెల్లింపులు వంటి బాధ్యతలు భారంగా మారుతాయి. రోజువారీ కూలి పనులు చేసుకుంటూ జీవించే కుటుంబాల పరిస్థితి మరింత దయనీయంగా మారుతుంది.

ఇలాంటి పరిస్థితుల్లో బాధిత కుటుంబాలకు తక్షణ ఆర్థిక భరోసా కల్పించాలనే ఆలోచనతో ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించింది. కుటుంబానికి సంపాదన అందించే వ్యక్తి మరణించిన సందర్భంలో రూ. 5 లక్షల బీమా మొత్తం అందించడం ద్వారా ఆ కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు అవకాశం కల్పించనుంది.కుటుంబంలో సంపాదించే వ్యక్తి ప్రాణానికి ఆర్థిక భద్రత కల్పించడమే కాకుండా, ఆయనపై ఆధారపడిన కుటుంబ సభ్యుల భవిష్యత్తుకు భరోసా ఇవ్వడం ఈ పథకం ప్రత్యేకత. కష్టకాలంలో ప్రభుత్వం తమకు అండగా ఉంటుందనే నమ్మకాన్ని పేద కుటుంబాల్లో కల్పించడమే దీని వెనుక ఉన్న ప్రధాన ఆశయం.

కుల మతాలకు అతీతంగా ప్రతి కుటుంబానికి ఈ అవకాశం

ఈ పథకంలో కులం, మతం, ఆదాయం వంటి భేదాలు లేకుండా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి బీమా రక్షణ కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. కుటుంబంలో ఉపాధి పొందుతూ కుటుంబ పోషణకు తోడ్పడుతున్న అర్హత కలిగిన వ్యక్తికి ఈ జీవిత బీమా వర్తిస్తుంది. 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన కుటుంబ సంపాదన సభ్యుడిని బీమా పరిధిలోకి తీసుకోనున్నారు. అర్హత కలిగిన కుటుంబాలు తమకు అనుకూలమైన వ్యక్తిని బీమా కోసం ఎంపిక చేసుకునే అవకాశం కల్పిస్తున్నారు. ఒక కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువ మంది ఉపాధి పొందుతున్నట్లయితే, వారిలో ఎవరికి జీవిత బీమా రక్షణ కల్పించాలనేది కుటుంబ సభ్యులే నిర్ణయించుకోవచ్చు. తద్వారా ప్రతి కుటుంబానికి తమ పరిస్థితులు, అవసరాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకునే వెసులుబాటు ఉంటుంది.కుటుంబంలో ప్రధానంగా ఆదాయం సంపాదించే వ్యక్తి ఎవరు? ఆయనపై ఎంతమంది ఆధారపడి ఉన్నారు? కుటుంబ పోషణలో ఎవరి పాత్ర కీలకంగా ఉంది? వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని బీమా కోసం వ్యక్తిని ఎంపిక చేసుకోవచ్చు.

నామినీ ఎంపికలో కుటుంబ సభ్యులకే స్వేచ్ఛ

ఈ పథకంలో మరో ముఖ్యమైన అంశం నామినీ ఎంపిక. బీమా పొందే వ్యక్తి తన కుటుంబ సభ్యుల్లో ఒకరిని లేదా పలువురిని నామినీలుగా ఎంపిక చేసుకునే అవకాశం ఉంది.అంతేకాకుండా, బీమా మొత్తం రూ.5 లక్షలను నామినీలకు ఏ నిష్పత్తిలో పంపిణీ చేయాలనే విషయాన్ని కూడా కుటుంబ సభ్యులే నిర్ణయించుకునే వెసులుబాటు కల్పిస్తున్నారు. ఒకరి కంటే ఎక్కువ మందిని నామినీలుగా ఎంపిక చేసుకున్న సందర్భంలో ప్రతి ఒక్కరికీ ఎంత మొత్తాన్ని కేటాయించాలనే వివరాలను కూడా నమోదు చేసుకోవచ్చు. దీనివల్ల బీమా మొత్తం పంపిణీ విషయంలో కుటుంబ సభ్యుల అభిప్రాయానికి ప్రాధాన్యత ఉంటుంది.నామినీ వివరాలు నమోదు చేసే సమయంలో పేర్లు, సంబంధాలు, ఆధార్ వివరాలు, బీమా



పొందే వ్యక్తి ఎంపిక, నామినీల వాటాల వివరాలను సరిచూసుకోవడం కీలకం కానుంది.

ఆధార్ కార్డుల ఆధారంగా అర్హుల గుర్తింపు

పథకానికి అర్హులైన వారిని గుర్తించేందుకు ఆధార్ కార్డులో నమోదైన పుట్టిన తేదీని ప్రామాణికంగా తీసుకోవాలని ప్రభుత్వం సూచించింది. 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన అర్హుల వివరాలను సేకరించనున్నారు. నమోదు ప్రక్రియలో ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాల్సి ఉంటుంది. కుటుంబంలో ఉపాధి పొందుతున్న వ్యక్తుల వివరాలు, బీమా కోసం ఎంపిక చేసిన వ్యక్తి వివరాలు, నామినీల వివరాలను నమోదు చేయనున్నారు.ఆధార్ కార్డులోని పుట్టిన తేదీ ఆధారంగా వయస్సును నిర్ధారించడం వల్ల అర్హత కలిగిన వ్యక్తుల ఎంపికలో స్పష్టత ఉంటుంది. వివరాల నమోదు సమయంలో ఆధార్‌లోని సమాచారానికి, దరఖాస్తులో పొందుపరిచిన వివరాలకు మధ్య వ్యత్యాసాలు లేకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంటుంది.

నవంబర్ 14 నుంచి 18 వరకు విస్తృత ప్రచారం

పథకం ప్రారంభానికి ముందుగానే ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను చేపడుతోంది. నవంబర్ 14 నుంచి 18 వరకు గ్రామాలు, పట్టణాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో డప్పు చాటింపు, దండోరా ద్వారా ప్రతి ఇంటికి పథకం వివరాలను చేరవేయనున్నారు. పట్టణ ప్రాంతాల్లోనూ ప్రజలకు అవగాహన కల్పించేలా ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ప్రజలకు పథకం ఉద్దేశం, అర్హతలు, వయస్సు పరిమితి, బీమా మొత్తం, నామినీ ఎంపిక, నమోదు విధానం వంటి అంశాలపై వివరించనున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకునేలా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించాల్సి ఉంటుంది. ముఖ్యంగా పథకాలపై అవగాహన తక్కువగా ఉన్న గ్రామీణ ప్రాంతాలు, మారుమూల ఆవాసాలు, పట్టణాల్లోని పేద కుటుంబాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు.

జిల్లా లో నవంబర్ 19 నుంచి ప్రత్యేక నమోదు కేంద్రాలు

నవంబర్ 19న పథకం పరంభమైన అనంతరం రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలు, పట్టణాల్లో ప్రత్యేక నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ కేంద్రాల ద్వారా అర్హులైన కుటుంబాల నుంచి వివరాలు సేకరించి నమోదు ప్రక్రియ చేపట్టనున్నారు.ప్రతి కుటుంబానికి ఈ పథకం ప్రయోజనం అందేలా విస్తృత స్థాయిలో నమోదు కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ పంచాయతీ స్థాయిలో, పట్టణ ప్రాంతాల్లో సంబంధిత మున్సిపల్ యంత్రాంగం ఆధ్వర్యంలో సమన్వయంతో కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లనున్నారు.ప్రజలు నమోదు కేంద్రాలకు వచ్చినప్పుడు వారికి అవసరమైన సమాచారం అందించడంతో పాటు, దరఖాస్తు ప్రక్రియను సులభతరం చేయడం అధికారుల బాధ్యతగా ఉంటుంది.కుటుంబ సభ్యులు ఎంచుకున్న బీమా పొందే వ్యక్తి వివరాలు, నామినీ వివరాలు, పంపిణీ నిష్పత్తి వంటి అంశాలను జాగ్రత్తగా నమోదు చేయాల్సి ఉంటుంది. నమోదు పూర్తయిన తర్వాత వివరాలను మరోసారి పరిశీలించడం ద్వారా భవిష్యత్తులో సమస్యలు తలెత్తకుండా చూడవచ్చు.

వివరాలు డిజిటల్ విధానం లో పారదర్శక నమోదు

ఈ పథకంలో నమోదు ప్రక్రియను పూర్తి పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం డిజిటల్ విధానానికి ప్రాధాన్యత ఇస్తోంది. దరఖాస్తుల స్వీకరణ నుంచి నామినీ వివరాల నమోదు వరకు ప్రతి అంశాన్ని జాగ్రత్తగా నమోదు చేయాలని అధికారులకు సూచించింది. కుటుంబ సభ్యులు అందించిన సమాచారాన్ని సంబంధిత డిజిటల్ వ్యవస్థలో నమోదు చేసే సమయంలో ఎలాంటి తప్పులు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుంది. ముఖ్యంగా ఒకే కుటుంబానికి సంబంధించిన వివరాలు మరో కుటుంబంతో కలవకుండా, అర్హులైన వ్యక్తి ఎంపికలో పొరపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలి.దరఖాస్తు నమోదు పూర్తయిన తర్వాత అందులో పొందుపరిచిన వివరాలను సంబంధిత కుటుంబ సభ్యులకు చదివి వినిపించాలి. వారు ఎంపిక చేసుకున్న వ్యక్తి వివరాలు, నామినీల పేర్లు, బీమా మొత్తం పంపిణీ నిష్పత్తి తదితర అంశాలను మరోసారి ధ్రువీకరించుకోవాలి.కుటుంబ సభ్యుల అంగీకారం తీసుకున్న తర్వాతే నమోదు ప్రక్రియను పూర్తిచేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ విధానం వల్ల తప్పులు, అపోహలు, భవిష్యత్తులో తలెత్తే వివాదాలను నివారించేందుకు అవకాశం ఉంటుంది.

సూర్యాపేట జిల్లాలో సుమారు 3 లక్షల 29 వేల 974 కుటుంబాలకు జీవిత బీమా భరోసా

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని సూర్యాపేట జిల్లాలో పకడ్బందీగా అమలు చేసేందుకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మొత్తం 3,29,974 కుటుంబాలకు పథకం వివరాలు చేరేలా కార్యాచరణ రూపొందించారు.జిల్లాలోని 23 మండలాల పరిధిలో 486 గ్రామ పంచాయతీల ద్వారా 2,41,188 కుటుంబాలకు, ఐదు మున్సిపాలిటీల పరిధిలోని 141 వార్డుల ద్వారా 88,746 కుటుంబాలకు పథకంపై అవగాహన కల్పించనున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలను కలిపి మొత్తం 627 గ్రామ పంచాయతీలు, వార్డుల పరిధిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.నవంబర్ 14 నుంచి 18 వరకు విస్తృత ప్రచారం నిర్వహించి ప్రతి కుటుంబానికి పథకం వివరాలు తెలియజేయనున్నారు. నవంబర్ 19 నుంచి ప్రత్యేక నమోదు కేంద్రాల ద్వారా అర్హులైన కుటుంబాల వివరాలను సేకరించనున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ అర్హుల గుర్తింపు, వివరాల నమోదు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించనున్నారు.

పేద కుటుంబాలకు కష్టకాలంలో అండగా నిలిచే గొప్ప సామాజిక భద్రతా కార్యక్రమం

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రాముఖ్యతను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ వివరిస్తూ, కుటుంబాన్ని పోషించే వ్యక్తికి అనుకోని ప్రమాదం లేదా మరణం సంభవించినప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోకుండా రూ. 5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. కుటుంబ పెద్దను కోల్పోయిన సమయంలో పిల్లల చదువులు, కుటుంబ పోషణ, ఇతర అత్యవసర అవసరాలకు ఈ బీమా మొత్తం ఆర్థికంగా తోడ్పడుతుందని తెలిపారు. కులమతాలకు అతీతంగా అర్హులైన కుటుంబాలకు బీమా భద్రత కల్పించాలనే ప్రభుత్వ సంకల్పం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు.ఇందిరమ్మ జీవిత బీమా పథకం అమలులో ప్రతి అర్హ కుటుంబానికి సమాచారం చేరడం అత్యంత ముఖ్యమని, ఆధార్‌లోని పుట్టిన తేదీ ఆధారంగా అర్హుల వయస్సును నిర్ధారించాలని అధికారులకు సూచించారు. బీమా కోసం ఎంపిక చేసిన వ్యక్తి వివరాలు, నామినీల పేర్లు, వారికి కేటాయించే బీమా మొత్తం వాటాలను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నమోదు చేయాలని ఆదేశించారు. నమోదు పూర్తయిన తర్వాత కుటుంబ సభ్యులకు వివరాలను మరోసారి చదివి వినిపించి, వారి అంగీకారంతో ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ లక్ష్యం క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో అమలయ్యేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

పేద కుటుంబాల భవిష్యత్తు పై నమ్మకం

సాధారణంగా జీవిత బీమా పొందాలంటే వ్యక్తిగతంగా పాలసీలు తీసుకోవడం, ప్రీమియం చెల్లించడం వంటి ప్రక్రియలు ఉంటాయి. అయితే ప్రతి కుటుంబానికి సామాజిక భద్రత కల్పించాలనే ప్రభుత్వ సంకల్పంలో భాగంగా ఈ పథకాన్ని రూపొందించడం విశేషం.కుటుంబంలో సంపాదించే వ్యక్తికి ఏదైనా అనుకోని సంఘటన జరిగినప్పుడు రూ. 5 లక్షల బీమా మొత్తం ఆ కుటుంబానికి ఆర్థిక ఆసరాగా నిలవనుంది. పిల్లల చదువులు, కుటుంబ పోషణ, ఇతర అత్యవసర అవసరాలను కొంతవరకు తీర్చుకునేందుకు ఈ మొత్తం ఉపయోగపడుతుంది.కుటుంబ పెద్దను కోల్పోయిన బాధను ఏ ఆర్థిక సహాయం భర్తీ చేయలేకపోయినా, ఆ సమయంలో కుటుంబం పూర్తిగా ఆర్థిక సంక్షోభంలోకి వెళ్లకుండా నిలబెట్టేందుకు ఈ పథకం తోడ్పడనుంది.ముఖ్యంగా అసంఘటిత రంగాల్లో పనిచేసే కార్మికులు, రోజువారీ కూలీలు, చిన్నచిన్న ఉపాధి పనుల ద్వారా కుటుంబాలను పోషించుకునే వారికి ఈ తరహా సామాజిక భద్రత ఎంతో అవసరం.

సంక్షేమంతో పాటు సామాజిక భద్రత కు ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత

ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు కేవలం తక్షణ ఆర్థిక ప్రయోజనాలకే పరిమితం కాకుండా, ప్రజల భవిష్యత్తుకు భరోసా కల్పించేలా ఉండాలి. ఈ దిశగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ఒక కీలక అడుగుగా నిలవనుంది.కుటుంబంలోని సంపాదనపరుడి జీవితానికి బీమా రక్షణ కల్పించడం ద్వారా ఆయనపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు ఆర్థిక భద్రత కల్పించాలన్నది ఈ పథకం వెనుక ఉన్న ప్రధాన ఆలోచన. ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా భద్రత కల్పించాలనే లక్ష్యం సామాజిక భద్రతకు కొత్త దిశను చూపనుంది. కులమతాలకు అతీతంగా అర్హత కలిగిన కుటుంబాలకు ఈ అవకాశం కల్పించాలన్న ప్రభుత్వ నిర్ణయం పథకం ప్రాధాన్యతను మరింత పెంచుతోంది.

ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. నవంబర్ 14 నుంచి 18 వరకు జరిగే ప్రచార కార్యక్రమాల్లో పథకం వివరాలను తెలుసుకోవాలని, నవంబర్ 19 నుంచి ప్రారంభమయ్యే నమోదు ప్రక్రియలో అవసరమైన వివరాలను అందించాలని సూచిస్తున్నారు.కుటుంబంలో బీమా కోసం ఎంపిక చేసుకునే వ్యక్తి, నామినీల వివరాలను కుటుంబ సభ్యులందరూ చర్చించి నిర్ణయించుకోవడం మంచిది. ఆధార్ కార్డులోని పుట్టిన తేదీ, ఇతర వివరాలను పరిశీలించుకోవాలి. నమోదు సమయంలో అధికారులకు సరైన సమాచారాన్ని అందించాలి.నమోదు పూర్తయిన అనంతరం నమోదు చేసిన వివరాలను తప్పనిసరిగా పరిశీలించి, తమ అంగీకారాన్ని తెలియజేయాలి.

దేశానికే ఆదర్శంగా... తెలంగాణ ప్రజల సంక్షేమమే ఆలోచనగాలి

ప్రతి కుటుంబానికి జీవిత బీమా భరోసా కల్పించాలన్న తెలంగాణ ప్రభుత్వ ఆలోచన సామాజిక భద్రత రంగంలో ప్రాధాన్యత కలిగిన కార్యక్రమంగా నిలవనుంది. కుటుంబంలో సంపాదించే వ్యక్తి మరణించినప్పుడు ఆ కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక రక్షణ అందించడం ద్వారా పేద కుటుంబాలకు ప్రభుత్వ అండను అందించాలన్నది ఈ పథకం లక్ష్యం.ఒక కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి భద్రత కల్పించడం, పిల్లల భవిష్యత్తుకు ఆసరా ఇవ్వడం, కుటుంబ సభ్యులకు కష్టకాలంలో అండగా నిలవడం వంటి అంశాలను ఈ పథకం ప్రాధాన్యతగా తీసుకుంది నవంబర్ 19న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం కానున్న ఈ పథకం అమలుకు రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. జిల్లాల వారీగా కలెక్టర్ల పర్యవేక్షణలో అధికారులు సమన్వయంతో పనిచేస్తూ అర్హులైన కుటుంబాలకు పథకం ప్రయోజనాలు చేరేలా చర్యలు చేపడుతున్నారు.సూర్యాపేట జిల్లాలోనూ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పర్యవేక్షణలో ఈ పథకం పై విస్తృత ప్రచారం, అర్హుల గుర్తింపు, పారదర్శక నమోదు ప్రక్రియకు ప్రాధాన్యత ఇస్తున్నారు.కుటుంబానికి అండగా నిలిచే వ్యక్తి జీవితానికి రూ. 5 లక్షల బీమా రక్షణ.. ఆ కుటుంబ భవిష్యత్తుకు ప్రభుత్వ భరోసా.. ఇదే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రధాన లక్ష్యం.

ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించాలన్న సంకల్పంతో చేపట్టిన ఈ కార్యక్రమం సమర్థవంతంగా అమలైతే రాష్ట్రంలోని అనేక కుటుంబాలకు కష్టకాలంలో కొండంత అండగా నిలవనుంది

టీమిండియా సంచలన విజయం

వన్డే సిరీస్ కైవసం..

కివీస్ ఏడేళ్ల రికార్డుకు బ్రేక్

న్యూజిలాండ్‌పై చివరి వన్డేలో 22 పరుగుల తేడాతో గెలిచిన టీమిండియా

సొంతగడ్డపై కివీస్ 7 ఏళ్ల సిరీస్ విజయాల రికార్డుకు బ్రేక్

బ్యాటింగ్‌లో రాణించిన అక్షర్ పటేల్, ఇషాన్ కిషన్

బౌలింగ్‌లో అదరగొట్టిన అర్ష్‌దీప్ సింగ్, సిరాజ్



మౌంట్ మాంగనూయిలోని బే ఓవల్ వేదికగా జరిగిన ఆఖరి వన్డేలో భారత జట్టు అద్భుత పోరాట పటిమ కనబరిచింది. తక్కువ స్కోరు నమోదైన ఉత్కంఠ పోరులో న్యూజిలాండ్‌పై 22 పరుగుల తేడాతో విజయం సాధించి, వన్డే సిరీస్‌ను 3-1 తేడాతో కైవసం చేసుకుంది. ఈ విజయంతో కివీస్ గడ్డపై న్యూజిలాండ్‌కు ఉన్న సుదీర్ఘ అజేయ రికార్డుకు భారత్ తెరదించింది. గత ఏడేళ్లలో సొంతగడ్డపై వరుసగా 11 ద్వైపాక్షిక వన్డే సిరీస్‌లను గెలుచుకున్న న్యూజిలాండ్‌కు ఇది ఊహించని షాక్. 2019 తర్వాత కివీస్ జట్టు తమ దేశంలో వన్డే సిరీస్ కోల్పోవడం ఇదే తొలిసారి కాగా, అప్పుడు కూడా భారత్ చేతిలోనే పరాజయం పాలవడం విశేషం. అంతేకాకుండా భారత హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత గౌతమ్ గంభీర్‌కు విదేశాల్లో ఇదే తొలి వన్డే సిరీస్ విజయం. 210 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ 48.1 ఓవర్లలో 187 పరుగులకే కుప్పకూలింది. పిచ్ పరిస్థితులను సరిగ్గా అర్థం చేసుకున్న తాత్కాలిక కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ వ్యూహాత్మకంగా పేసర్లకే ఎక్కువ ఓవర్లు ఇచ్చాడు. 36వ ఓవర్ వరకు స్పిన్నర్లను తీసుకురాకుండా పేస్ ఎటాక్‌తోనే కివీస్ బ్యాటర్లను కట్టడి చేశాడు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్ 3 వికెట్లతో రాణించగా, సిరాజ్ 2, అక్షర్ పటేల్ 2 వికెట్లు తీశారు. అరంగేట్రం చేసిన యశ్ ఠాకూర్, ఆకిబ్ నబీ తలో వికెట్ దక్కించుకున్నారు. కీలక సమయంలో నమన్ ధీర్ కివీస్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ (24) వికెట్ తీసి మ్యాచ్‌ను భారత్ వైపు తిప్పాడు. అంతకుముందు, టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా 42.1 ఓవర్లలో 209 పరుగు లకు ఆలౌట్ అయింది. సీనియర్ బ్యాటర్లు రోహిత్ శర్మ (7), విరాట్ కోహ్లీ (5) తీవ్రంగా నిరాశపరిచారు. అయితే అక్షర్ పటేల్ (46), ఇషాన్ కిషన్ (46) బాధ్యతాయుతంగా ఆడి జట్టును ఆదుకున్నారు. ఆఖర్లో మహ్మద్ సిరాజ్ (14 నాటౌట్), అర్ష్‌దీప్ సింగ్ (14) చివరి వికెట్‌కు జోడించిన 28 పరుగులు మ్యాచ్ ఫలితంలో అత్యంత కీలకంగా మారాయి.

ఒక్క మ్యాచ్ ఓడినా మళ్లీ కోహ్లీనే కెప్టెన్‌ను చేయాలంటారు: డుప్లెసిస్



ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) జట్టుకు నాయకత్వం వహించడం, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీతో ఉన్న అనుబంధంపై దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ ఫాఫ్ డుప్లెసిస్ ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు. విరాట్ కోహ్లీ నుంచి పూర్తి స్థాయి మద్దతు లభించడం వల్లే తాను ఆర్సీబీ సారథ్య బాధ్యతలను విజయవంతంగా నిర్వర్తించగలిగానని, అతడి అండ లేకపోతే తాను కెప్టెన్‌గా పూర్తిగా విఫలమయ్యేవాడినని స్పష్టం చేశాడు. క్రిక్‌ఇన్‌ఫో నిర్వహించిన 'క్రికెటర్స్ ఆన్ క్రికెటర్స్' కార్యక్రమంలో సహచర మాజీ ఆటగాడు డేల్ స్టెయిన్‌తో మాట్లాడుతూ డుప్లెసిస్ ఈ వివరాలను వెల్లడించాడు. 2021 సీజన్ ముగిసిన తర్వాత తనపై పనిభారాన్ని తగ్గించుకోవడానికి, బ్యాటింగ్‌పై మరింత దృష్టి పెట్టడానికి విరాట్ కోహ్లీ ఆర్సీబీ కెప్టెన్సీ నుంచి తప్పుకోవడం తెలిసిందే. ఆ తర్వాత 2022 వేలంలో ఆర్సీబీ ఫ్రాంచైజీ డుప్లెసిస్‌ను కొనుగోలు చేసి వెంటనే జట్టు పగ్గాలు అప్పగించింది. ఆ సమయంలో ఆర్సీబీ క్రికెట్ డైరెక్టర్‌గా ఉన్న మైక్ హెసన్.. జట్టుకు నాయకత్వం వహిస్తావా అని తనను అడిగాడని డుప్లెసిస్ గుర్తు చేసుకున్నాడు. మొదట కాస్త సందిగ్ధత ఉన్నప్పటికీ, విరాట్ కోహ్లీ నుంచి వచ్చిన ఒక మెసేజ్ ఆ సందేహాలన్నింటినీ పటాపంచలు చేసిందని డుప్లెసిస్ చెప్పాడు. "నా స్థానంలో మరొకరు కెప్టెన్సీ చేపట్టడానికి నీ కంటే మంచి నాయకుడు దొరకడు. నిన్ను జట్టులోకి ఆహ్వానించడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అంటూ కోహ్లీ తనకు మెసేజ్ పంపాడని డుప్లెసిస్ తెలిపాడు. విరాట్ పంపిన ఆ సందేశం తనలో ఎంతో గౌరవాన్ని, నాయకత్వ బాధ్యతలు స్వీకరించేలా ఆత్మవిశ్వాసాన్ని నింపిందని పేర్కొన్నాడు. మైదానంలోకి దిగే ముందు ఆందోళన చెందకుండా, అనుభవం ఉన్న నాయకుడిగా ముందుకు సాగడానికి కోహ్లీ ఇచ్చిన ధైర్యమే కారణమని చెప్పాడు. బాధ్యతలు స్వీకరించిన కొత్తలోనే తాను కోహ్లీతో ముఖాముఖి మాట్లాడినట్లు డుప్లెసిస్ వివరించాడు. "నీ మద్దతు లేకుండా ఈ బాధ్యతలను నిర్వర్తించడం నా వల్ల కాదు. నీ సహకారం లేకపోతే నేను కచ్చితంగా 100 శాతం విఫలమవుతాను. నీవు ఒక్క మాట మాట్లాడినా నా నాయకత్వం ముగిసిపోతుంది" అని కోహ్లీతో స్పష్టంగా చెప్పినట్లు గుర్తుచేసుకున్నాడు. ఆర్సీబీలో విరాట్ కోహ్లీకి ఉన్న క్రేజ్ అపారమైనదని, జట్టు ఒకటి లేదా రెండు మ్యాచ్‌లు ఓడిపోయినా వెంటనే కోహ్లీనే మళ్లీ కెప్టెన్ చేయాలనే డిమాండ్ దేశవ్యాప్తంగా వస్తుందని డుప్లెసిస్ పేర్కొన్నాడు. తాను 2020లోనే దక్షిణాఫ్రికా జట్టు కెప్టెన్సీ నుంచి వైదొలిగానని, అందుకే కెప్టెన్సీ వదిలేసి కేవలం ఒక ఆటగాడిగా ఉండటంపై కోహ్లీ మనస్తత్వం తనకు సులభంగా అర్థమైందని డుప్లెసిస్ అన్నాడు. తాము ఇద్దరం ఎన్నో ఏళ్లుగా ప్రత్యర్థులుగా ఆడినప్పటికీ, ఆర్సీబీలో కలవగానే సహజంగానే బలమైన స్నేహం ఏర్పడిందని చెప్పాడు. ఆర్సీబీకి సారథ్యం వహించిన మూడేళ్ల కాలంలో కోహ్లీ తనకు ఎల్లప్పుడూ వెన్నుదన్నుగా నిలిచాడని, ఆ మద్దతే జట్టును సమర్థంగా నడిపించేందుకు ఉపయోగపడిందని ఫాఫ్ డుప్లెసిస్ వివరించాడు.

సాంకేతికత ఆటను మెరుగుపరచాలి కానీ ఆటంకం కాకూడదు

యువ క్రికెటర్లకు సచిన్ హితవు



ముంబై వేదికగా జరిగిన ఇండియన్ స్ట్రీట్ ప్రీమియర్ లీగ్ సీజన్ 4 ఆటగాళ్ల వేలంలో భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ పాల్గొన్నాడు. ఈ సందర్భంగా భవిష్యత్ తరం క్రికెటర్లకు పలు కీలక సూచనలు చేశాడు. ఆధునిక క్రికెట్‌లో టెక్నాలజీ పాత్ర పెరుగుతున్న నేపథ్యంలో, దాన్ని ఏ విధంగా ఉపయోగించుకోవాలో వివరిస్తూనే, ఆటపై సహజమైన ప్రేమను కోల్పోకూడదని పిలుపునిచ్చాడు. యువ ఆటగాళ్లు ఒత్తిడిని అధిగమించి ఎలా రాణించవచ్చో సచిన్ సవివరంగా పంచుకున్నాడు. టెక్నాలజీ అనేది ఆటను మరింత మెరుగుపరుచుకోవడానికి మాత్రమే ఉపయోగపడాలని, అది ఆటపై పెత్తనం చేయకూడదని సచిన్ స్పష్టం చేశాడు. సాధన చేసే సమయంలో, మ్యాచ్ ప్రణాళికలు రూపొందించేటప్పుడు డేటా, వీడియో విశ్లేషణ వంటి టెక్నాలజీని వాడుకోవచ్చని తెలిపారు. అయితే మైదానంలోకి దిగిన తర్వాత బౌలర్‌ను ఎదుర్కొనే సమయంలో అధికంగా ఆలోచించడం మానేసి, సహజమైన అంతర్ దృష్టిపైనే ఆధారపడాలని సూచించాడు. టెక్నాలజీ ఆలోచనల్లో పడి ఆటపై దృష్టి మరల్చుకోవద్దని స్పష్టం చేశాడు అలాగే క్రికెట్ ఆడేటప్పుడు దక్కే ఆనందాన్ని ఎప్పటికీ దూరం చేసుకోవద్దని సచిన్ అన్నాడు. అంచనాలు, బాధ్యతలు, ఒత్తిళ్ల కారణంగా ఆటపై ఉన్న మక్కువ సన్నగిల్లకుండా చూసుకోవాలని హితవు పలికాడు. ఈ సందర్భంగా తన వ్యక్తిగత అనుభవాన్ని గుర్తు చేసుకుంటూ.. గతంలో ఇంగ్లండ్‌లో గాయం కారణంగా ఆటకు దూరమైన సమయంలో, శిక్షణ మరియు వృత్తిపరమైన బాధ్యతల మధ్య అసలైన ఆట ఆనందాన్ని దాదాపు మరచిపోయిన విషయాన్ని తాను గుర్తించానని పేర్కొన్నాడు. అందుకే ఆటగాళ్లు తమ ప్రాథమిక ఉత్సాహాన్ని ఎప్పుడూ కాపాడుకోవాలని చెప్పాడు. మరోవైపు గ్రామీణ, చిన్న పట్టణాల్లోని ప్రతిభావంతులను గుర్తించడంలో ఇండియన్ స్ట్రీట్ ప్రీమియర్ లీగ్ కీలక పాత్ర పోషిస్తోందని సచిన్ కొనియాడాడు. పారదర్శకమైన ఎంపిక విధానం, అత్యుత్తమ ప్రదర్శన ఆధారంగానే ఇక్కడ అవకాశాలు లభిస్తున్నాయని ప్రశంసించాడు. ఐఎస్‌పీఎల్ సీజన్ 3లో అద్భుతంగా రాణించి, సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ కోసం మహారాష్ట్ర జట్టుకు ఎంపికైన వివేక్ షెలార్‌ను ఈ సందర్భంగా ఉదాహరణగా ప్రస్తావించాడు. టెక్నాలజీతో సరైన సన్నద్ధత, మైదానంలో సహజ నైపుణ్యంతో కూడిన ఆట, ఆత్మవిశ్వాసం, ఆట పట్ల అంకితభావం ఉన్నప్పుడే క్రీడాకారులు గొప్ప శిఖరాలను అధిరోహించగలరని మాస్టర్ బ్లాస్టర్ యువ క్రీడాకారులకు దిశానిర్దేశం చేశాడు.

లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్ 2028

అమెరికా, బంగ్లాదేశ్‌లో క్రికెట్ క్వాలిఫైయింగ్ టోర్నీలు

లాస్ ఏంజెల్స్ 2028 ఒలింపిక్స్‌లో క్రికెట్ పునరాగమనానికి సంబంధించి అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) కీలక నిర్ణయాలు తీసుకుంది. ఒలింపిక్స్‌లో చోటు దక్కించుకునే జట్లను నిర్ణయించే ఆఖరి క్వాలిఫైయింగ్ టోర్నమెంట్ల వేదికలు, తేదీలను ఐసీసీ ఖరారు చేసింది. ఇండోనేషియాలోని బాలిలో జరిగిన ఐసీసీ బోర్డు సమావేశంలో ఈ మేరకు ఆమోదం తెలిపారు. పురుషుల విభాగం ఒలింపిక్ క్వాలిఫైయర్ టోర్నమెంట్‌ను 2028 ఫిబ్రవరి 5 నుంచి 13 వరకు అమెరికాలో నిర్వహించనున్నారు. మహిళల క్వాలిఫైయర్ పోటీలు బంగ్లాదేశ్ వేదికగా 2028 ఫిబ్రవరి 26 నుంచి మార్చి 5 వరకు జరుగుతాయి. ఈ రెండు టోర్నమెంట్లలోనూ ఎనిమిదేసి జట్లు తలపడతాయి. ఒక్కో టోర్నీలో జట్లను నాలుగు చొప్పున రెండు గ్రూపులుగా విభజించి, మొత్తం 13 మ్యాచ్‌లు నిర్వహిస్తారు. గ్రూప్ విజేతలుగా నిలిచిన జట్లు ఫైనల్లో తలపడతాయి. ఫైనల్ విజేత లాస్ ఏంజెల్స్ 2028 ఒలింపిక్స్‌కు నేరుగా అర్హత సాధిస్తుంది. ఈ సందర్భంగా ఐసీసీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో) సంజోగ్ గుప్తా



మాట్లాడుతూ.. అంతర్జాతీయంగా క్రికెట్ విస్తరణకు, క్రీడాకారులకు అవకాశాలు కల్పించేందుకు ఈ ఈవెంట్స్ క్యాలెండర్, క్వాలిఫికేషన్ ప్రక్రియ ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. అంతర్జాతీయ క్రికెట్ సమగ్ర వికాసానికి ఐసీసీ షెడ్యూల్ ఒక పటిష్ఠమైన పునాదిగా నిలుస్తుందని, ఆటగాళ్లు ముందస్తు ప్రణాళికలతో సిద్ధం కావడానికి ఇది ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు.

టీ20 ప్రపంచకప్ క్వాలిఫైయర్ల విధానం

2028లో ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ సంయుక్తంగా ఆతిథ్యం ఇవ్వనున్న పురుషుల టీ20 ప్రపంచకప్‌నకు సంబంధించిన గ్లోబల్ క్వాలిఫైయర్ ఫ్రేమ్‌వర్క్‌ను కూడా బోర్డు ఆమోదించింది. 2028 తొలి త్రైమాసికంలో 16 జట్లతో మొత్తం 31 మ్యాచ్‌ల పాటు ఈ టోర్నీ జరగనుంది. నాలుగు గ్రూపులుగా పోటీలు నిర్వహించి క్వార్టర్ ఫైనల్స్, సెమీస్, ఫైనల్ ద్వారా 8 జట్లను ప్రధాన టోర్నీకి ఎంపిక చేస్తారు. అలాగే, 2028 మహిళల టీ20 ప్రపంచకప్ గ్లోబల్ క్వాలిఫైయర్‌లో నెదర్లాండ్స్, స్కాట్లాండ్‌లతో పాటు ప్రాంతీయ అర్హత టోర్నీల నుంచి వచ్చే మరో 8 జట్లు తలపడతాయి. ఆఫ్రికా, ఆసియా, ఈస్ట్ ఆసియా-పసిఫిక్ ప్రాంతాల నుంచి రెండేసి, అమెరికాస్, యూరప్ నుంచి ఒక్కో జట్టు ఇందులో పాల్గొంటాయి. ఈ గ్లోబల్ క్వాలిఫైయర్‌లో టాప్ 2 స్థానాల్లో నిలిచిన జట్లు మహిళల టీ20 ప్రపంచకప్‌నకు అర్హత సాధిస్తాయి.

2035 వరకు ఐసీసీ ఈవెంట్ల షెడ్యూల్

భవిష్యత్ ప్రణాళికల్లో భాగంగా 2035 వరకు జరగనున్న పలు ప్రధాన టోర్నమెంట్ల తేదీలు, వేదికలను ఐసీసీ వెల్లడించింది:

2028 పురుషుల టీ20 ప్రపంచకప్: ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ (అక్టోబర్ 12 – నవంబర్ 12)

2029 వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్: ఇంగ్లండ్ (జూన్ 8 – 12)

2029 పురుషుల ఛాంపియన్స్ ట్రోఫీ: భారత్ (అక్టోబర్ 9 – 28)

2030 పురుషుల టీ20 ప్రపంచకప్: ఇంగ్లండ్, ఐర్లాండ్, స్కాట్లాండ్ (జులై 4 – ఆగస్టు 4)

2031 పురుషుల వన్డే ప్రపంచకప్: భారత్, బంగ్లాదేశ్ (అక్టోబర్ 9 – నవంబర్ 23)

వీటితో పాటు 2032 పురుషుల టీ20 ప్రపంచకప్, 2033 డబ్ల్యూటీసీ ఫైనల్, ఛాంపియన్స్ ట్రోఫీ, 2034 టీ20 ప్రపంచకప్, 2035 డబ్ల్యూటీసీ ఫైనల్, వన్డే ప్రపంచకప్‌లను నిర్వహించనున్నట్లు ఐసీసీ తెలిపింది. వీటి ఆతిథ్య దేశాల వివరాలను రానున్న రోజుల్లో వెల్లడించనున్నారు.

అలాగే 2027 పురుషుల వన్డే వరల్డ్ కప్ క్వాలిఫైయర్ టోర్నమెంట్‌ను 2027 ఫిబ్రవరి–మార్చి నెలల్లో 10 జట్లతో, 23 మ్యాచ్‌ల ఫార్మాట్‌లో నిర్వహించనున్నట్లు బోర్డు స్పష్టం చేసింది.



జోరు పెంచిన శృతిహాసన్!

ప్రముఖ సౌత్ స్టార్ హీరోయిన్ శృతిహాసన్ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. సీనియర్ స్టార్ హీరో కమలహాసన్ వారసురాలిగా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన ఈమె.. నటి గానే కాకుండా సింగర్ గా కూడా మంచి పేరు సొంతం చేసుకుంది.. ముఖ్యంగా పలు చిత్రాలలో స్వయంగా పాటలు పాడి ప్రేక్షకులను అలరించిన విషయం తెలిసిందే. అనగనగా ఒక ధీరుడు చిత్రంతో తెలుగు ప్రేక్షకులను పలకరించిన శృతిహాసన్ పలు చిత్రాలు చేసింది కానీ అవేవీ ఈమె కెరియర్కు వర్కౌట్ కాలేదు.దాంతో ఐరన్ లెగ్ అనే ముద్ర కూడా వేయించుకుంది.

కానీ హరీష్ శంకర్ దర్శకత్వంలో పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన గబ్బర్ సింగ్ సినిమాతో భారీ క్రేజ్ దక్కించుకుంది. ఈ ఒక్క సినిమాతో గోల్డెన్ లెగ్ అనిపించుకున్న శృతిహాసన్ మళ్లీ అడపాదడపా సినిమాలు చేసి ప్రభాస్ సరసన సలార్ సినిమాలో నటించి పాన్ ఇండియా స్టార్ హీరోయిన్గా మరింత క్రేజ్ సొంతం చేసుకుంది. అలాంటి ఈమె మొన్నటి వరకు సైలెంట్ అయిపోయింది కానీ ఇప్పుడు వరుస పెట్టి సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరించే ప్రయత్నం చేస్తోంది. అందులో భాగంగానే తాజాగా ఈమె నటిస్తున్న చిత్రం ఆకాశంలో ఒక తార. పవన్ సాధినేని దర్శకత్వం లో దుల్కర్ సల్మాన్, సాత్విక వీరవల్లి జంటగా నటిస్తున్న చిత్రం ఇది. ఇందులో శృతిహాసన్ కీలకపాత్ర పోషిస్తుండగా స్వానిక, రుహాని శర్మ, మురళీ శర్మ, గెటప్ శ్రీను, ప్రవీణ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. నవంబర్ 20వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో ఈ సినిమా ప్రమోషన్స్ లో జోరుగా పాల్గొంటూ ఆడియన్స్ లో మరింత పాపులారిటీ దక్కించుకునే ప్రయత్నం చేస్తోంది.



పవన్‌తో మరో సినిమా..

దిల్ రాజు ప్రయత్నాలు ఫలిస్తాయా?

పవన్ కళ్యాణ్ రాజకీయాల్లో బిజీగా ఉన్నప్పటికీ కొత్త సినిమాల కోసం నిర్మాతలు ప్రయత్నిస్తూనే ఉన్నారు. అయితే డిప్యూటీ సీఎం బాధ్యతల మధ్య షూటింగ్‌కు ఎక్కువ రోజులు కేటాయించడం పవన్‌కు అంత ఈజీ కాదు. ఇప్పటికే 'హ+' సీక్వెల్ కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఈ సమయంలో పవన్‌తో మరో సినిమా చేయడానికి నిర్మాత దిల్ రాజు ముందుకొచ్చారు. ఇటీవల జరిగిన వీళ్ల భేటీ కూడా ఇందుకోసమేనని తెలిసింది. దిల్ రాజు తన భార్య తేజస్వినితో కలిసి పవన్ కళ్యాణ్‌ను కలిశారు. ఆ ఫొటోలు బయటకు రావడంతో కొత్త సినిమాపై వార్తలు మొదలయ్యాయి. శుక్రవారం జరిగిన 'రామాయణం', 'సీన్' సక్సెస్ ప్రెస్‌మీట్‌లో దిల్ రాజు కూడా ఈ విషయాన్ని ప్రస్తావించారు. పవన్‌తో సినిమా చేయాలనే ఉద్దేశంతోనే కలిశానని చెప్పారు. ఇద్దరూ నవ్వుతూ ఉన్న ఫొటోలే సమావేశం ఎలా జరిగిందో చెబుతాయంటూ ఒక హింట్ అయితే ఇచ్చారు. గతంలో పవన్‌తో దిల్ రాజు 'వకీల్ సాబ్' నిర్మించారు. హిందీ చిత్రం 'పింక్' రీమేక్‌గా వచ్చిన ఆ సినిమాకు వేణు శ్రీరామ్ దర్శకత్వం వహించారు. పవన్ రాజకీయాల్లోకి వెళ్లిన తర్వాత కొంత గ్యాప్ తీసుకుని నటించిన సినిమా కూడా అదే. మళ్లీ పవన్‌తో మంచి సినిమా చేయాలని అప్పటి నుంచే అనుకుంటున్నట్లు దిల్ రాజు చెప్పారు. అయితే ఈసారి ఎలాంటి కథతో ముందుకు వెళ్తారనేది ఇంకా ఖరారు కాలేదు. మరోవైపు పవన్ కోసం దర్శకులు, కథలను వెతుకుతున్నట్లు ఇండస్ట్రీలో వార్తలు వస్తున్నాయి. గతంలో వంశీ పైడిపల్లి దర్శకత్వంలో పవన్‌తో సినిమా చేయడానికి దిల్ రాజు ప్రయత్నించినట్లు ప్రచారం జరిగింది. అయితే ప్రస్తుతం వంశీ పైడిపల్లి సల్మాన్ ఖాన్ సినిమాతో బిజీగా ఉన్నారు. దీంతో పవన్ కొత్త ప్రాజెక్ట్‌కు మరో దర్శకుడిని తీసుకుంటారా అనే విషయంలో కూడా రకరకాల ప్రచారాలు జరుగుతున్నాయి.

లగ్జరీ కంటే ప్రశాంతతే ముఖ్యం..ఎందుకో చెప్పిన సీతమ్మ

నేచురల్ బ్యూటీ సాయి పల్లవి ఎంత సెలక్టివ్ గా సినిమాలు చేస్తుందన్నది చెప్పాల్సిన పనిలేదు. అమ్మడు ఏ సినిమా సైన్ చేయాలన్నా? అందులో బలమైన పాత్ర అయితేనే కమిట్ అవుతుంది. పాత్రలో బలం లేకుండా పారితోషికంతో కమిట్ చేయించాలంటే? అమ్మడితో సాధ్యం కాని పని. అందుకే మిగతా హీరోయిన్లతో సాయి పల్లవిని ఎంత మాత్రం పోలిక చేయడానికి అవకాశం ఉండదన్నది కాదనలేని నిజం. ఇక వ్యక్తిగత జీవితంలో అంతే స్వేచ్ఛనుగానూ జీవించడానికి ఇష్టపడుతుంది. బయటకు వెళ్లాలనుకుంటే తానో సెలబ్రిటీని అన్న విషయాన్ని మర్చిపోయి వ్యవహరిస్తుంది. ఎవరికీ తెలియకుండా ముఖానికి స్కార్ఫ్ కట్టుకుని ఎంచక్కా వీధులన్నింటిని చుట్టేస్తుంది. నచ్చిన సినిమాలు థియేటర్ కు వెళ్లి సామాన్య జనంతో కలిసి చూస్తుంటుంది. అలాగే నిజ జీవితంలోనూ అంతే నిరాడంబరంగా జీవిస్తారనే పేరుంది. ఎంతటి స్టార్‌డమ్ ఉన్నా? గ్లామర్ ఆర్భాటాలకు దూరంగా ఉంటుంది. కోయంబత్తూరులో సాయి పల్లవికి 8 కోట్ల విలువ చేసే ఇల్లు ఉంది. ఆ ఇల్లు విలాసాల కంటే సాంప్రదాయం..ప్రశాంతతకు పెద్దపీట వేయడం విశేషం. సాధారణంగా హీరోయిన్ల ఇళ్లు అంటే ఖరీదైన ఇంటీరియర్స్..అత్యాధునిక హంగులతో మెరిసిపోతుంటాయి. కానీ సాయి పల్లవి నివాసం మాత్రం ఇందుకు పూర్తిగా భిన్నం. నిర్మాణ శైలిలో సాంప్రదాయ దక్షిణ భారతీయ మూలాలు.. కుటుంబ సభ్యుల మధ్య బంధాన్ని పెంచే సాధారణ ఫర్నిచర్‌కు మాత్రమే చోటు కల్పించారు. విలాసవంతమైన డిజైన్ల కంటే ఇంట్లో ఉన్నవారికి కావాల్సిన సౌకర్యం.. ప్రశాంత వాతావరణం ఉండేలా ఇంటిని తీర్చిదిద్దడం కుటుంబ ఆలోచన విధానాన్ని తెలియజేస్తుంది. ఇంటిలో లివింగ్ రూమ్ విశాలంగా ఉండి కుటుంబ సభ్యులంతా కలిసి సమయం గడిపేలా డిజైన్ చేసారు. సంప్రదాయ చెక్కతో చేసిన ఫర్నిచర్.. కంఫర్టబుల్ కౌచ్‌లు .. ఇంట్లో చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసే ఫ్యామిలీ ఫోటోలు గదికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



భర్తతో ప్రేమ.. ఆ తర్వాత వేరే వాళ్లతో డేటింగ్.. కాజల్ లవ్ స్టోరీ ఇదే..!

టాలీవుడ్‌లో చందమామగా పేరు తెచ్చుకున్న కాజల్ అగర్వాల్ సాధారణంగా తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన విషయాలను బయటకు చెప్పడానికి పెద్దగా ఇష్టపడదు. సినిమాలు గురించి మాత్రమే ఎక్కువగా మాట్లాడే ఈమె తాజాగా తన ప్రేమకథ గురించి ఆసక్తికరమైన విషయాలను బయటపెట్టింది. ముఖ్యంగా తన భర్త గౌతమ్ కిచ్లూను పెళ్లి చేసుకోవడానికి ముందు జరిగిన కొన్ని ఇంట్రెస్టింగ్ విషయాలను బయటకి చెప్పడంతో ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కాజల్, గౌతమ్ ప్రేమించుకుని పెళ్లి చేసుకున్నారనే విషయం అందరికీ తెలిసిందే తెలిసిందే. అయితే వీరిద్దరి ప్రేమ ప్రయాణం మొదటి నుంచి సాఫీగా సాగలేదట. దాదాపు 13 లేదా 14 ఏళ్ల క్రితమే ఇద్దరి మధ్య ప్రేమ మొదలైందని కాజల్ వెల్లడించింది. కానీ అప్పట్లో కొన్ని కారణాల వల్ల, ఇద్దరూ విడిపోయి తమ జీవితాల్లో ముందుకు వెళ్లిపోయారట. ఈ క్రమంలో ఇద్దరూ ఇతర వ్యక్తులతో డేటింగ్ కూడా చేశారని కాజల్ చెప్పడం అందరిని ఆశ్చర్యపరిచింది. "మేము దాదాపు 13 లేదా 14 ఏళ్ల క్రితం ప్రేమలో ఉన్నాం. కానీ మధ్యలో విడిపోవలసి వచ్చింది. ఆ తర్వాత ఇద్దరం మా జీవితాల్లో ముందుకు వెళ్లిపోయాం. ఇతర వ్యక్తులతో డేటింగ్ చేశాం. కానీ ఆ అనుభవాల ద్వారా మాకు ఏం కావాలో అర్థమైంది" అని కాజల్ తన ప్రేమకథ గురించి వివరించింది.



Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA